# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..




16లో..

- ఆరుగ్యారంటీల అమలుకు ప్రభుత్వం కృషి
- దరఖాస్తులు స్వీకరించిన ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఏర్పాటు వేసిన ప్రజాపాలన కార్యక్రమం దర ఖాస్తుల స్వీకరణ జోరుగా సాగు తోంది. మహదేవపూర్ మండలంలోని..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 30, డిసెంబర్ 2023 16 పేజీలు


## కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవిక అంశాలను ప్రజల

2లో..

మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వచ్చిన రాష్ట్ర మంత్రుల బృందం

# ముందుంచాలి



- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- ప్రాజెక్టుల్లో జరిగిన అవతకవకలపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశం
- 3వ టిఎంసీ చేపట్టాల్సిన అవసరంపై వివరాలు సమర్పించాలి
- ముంపు ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ప్రణాళికబద్ధంగా కృషి
- ప్రాణిహిత చేవేళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా సాధనకు కృషి


*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవిక అంశా లను ప్రజల ముందు ఉంచా లని ప్రభుత్వం నిర్ణ యించి ఆ దిశగా అవ సరమైన చర్యలు తీసు కుంటుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జయ శంకర్ భూపా లపల్లి జిల్లా లోని మహదేవ పూర్ మండల ంలో గల మేడి గడ్డ వద్ద నిర్మించిన లక్ష్మీ బ్యారేజీని రాష్ట్ర నీటి పారు దల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్ర మలు, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి....

- గ్యాస్ ఏజెన్సీల ఎదుట జనం బారులు
- రాయితీ సిలిండర్ కోసమేనని తప్పుడు ప్రచారం
- జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు

వివరాలు 2లో..

# ఈ-కేవైసీతో ఇక్కట్లు



**అసత్య ప్రచారం..**

**ఈ-కేవైసీకి నిర్ణీత గడువు లేదని ఏజెన్సీ నిర్వ హకులు చెబుతున్నా వినియోగ దారులు పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రాయితీ సిలిండర్ రాదనే అసత్య ప్రచారంతో వినియోగ దారులు పనులు వదులకు గ్యాస్ ఏజెన్సీ వద్ద క్యూ కడు తున్నారు. ఇప్పటికే మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారం భించడంతో త్వరలో రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వ నున్నట్లు ప్రచారం జరుగు తుండడంతో ఈ-కేవైసీ చేయా లని ప్రజలు గ్యాస్ ఏజెన్సీలపై ఒత్తిడి తెస్తు న్నారు. జిల్లా వ్యాప్తంగా గ్యాస్ ఏజెన్సీలు ఉండగా, నాలుగు లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.**

*ప్రభాతవార్త, వరంగల్ :*


గ్యాస్ వినయోగదారులు ఈ-కేవైసీ కోసం ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు హామీలో భాగంగా వంటింటి గ్యాస్ వినియోగదారులకు రూ.500లకే సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో త్వరలో రూ.500లకే సిలిండర్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ-కేవైసీ లేకుంటే రాయితీ మంజూరు కాదనే అసత్య ప్రచారంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు పరుగులు పెడుతున్నారు. జిల్లాలోని పలు ఏజెన్సీల ఎదుట వేకువజాము నుంచి రాత్రి వరకు నిరీక్షిస్తున్నారు.

**రెండేళ్లకు ఒకసారి..**

ప్రతీ రెండేళ్లకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచిస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే రాయితీ సిలిండర్‌కు ఈ-కేవైసీకి సంబందం లేదని గ్యాస్ ఏజెన్సీలు అధికారులు చెబుతున్నా వినియోగదారులు పొరబడుతున్నారు. లబ్ధిదారులు సంఖ్య లెక్కించడానికి ఈ-కేవైసీని చేయించాలి. వినియోగదారులు మరణించడం, ఒక ఏజెన్సీ నుంచి మరో ఏజెన్సీకి బదిలీ చేయించుకోవడం, కనెక్షన్‌ను రద్దు చేయించుకోవడం వంటి కారణాలతో ఈ-కేవైసీ చేయించాల్సి ఉంటుంది. దీంతో గ్యాస్ వినియోగదారుల సంఖ్య తెలుస్తోంది. వాస్తవానికి ఎన్నికల కోడ్ అమల్లోకి రాక ముందే ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని ఉత్తర్వులు వచ్చాయి, అయితే వాస్తవాలు తెలియకపోవడంతో వినియోగదారులు పొరపడుతున్నారు.

# రేటు ఎక్కువ..... దిగుబడి తక్కువ

16లో..



- సన్నరకానికి క్వింటాకు రూ.2500లు
- దయనీయంగా మారిన రైతుల పరిస్థితి
- ఆవేదనలో ములుగు జిల్లా రైతాంగం

*ములుగు, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ములుగు జిల్లాలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పుడు కురిసిన వర్షాల ప్రభావం ప్రధానంగా వరిపైరుపై పడటంతో దిగుబడి తవ్రంగా పడిపోయింది. పండిన సన్న ధాన్యం వరి వంగడానికి క్వింటాలుకు రూ. 2300 ల నుండి రూ. 2500 ల వరకు ధర పులుకుతండటంతో రైతులు

## వరంగల్ ఆర్టీసీ..... బస్టాండ్‌ను ముట్టడించిన.... ఆటో డ్రైవర్లు

- మహాలక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్నామని ఆందోళన

2 పేజీలో...

ప్రభుత్వం ఆదుకోకుంటే ఆత్మహత్యలే అంటూ హెచ్చరిక



*ప్రభాతవార్త, వరంగల్ :*

కాంగ్రెస్ ప్రభుత్వం మహిలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో గిరాకీ లేక అనేక ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగుతున్నారు. ఈ క్రమంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు శుక్రవారం వరంగల్ బస్టాండ్‌ను ముట్టడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

# కాళేశ్వర ప్రాజెక్టు వాస్తవిక అంశాలను ప్రజల ముందుంచాలి

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిలతో కూడిన మంత్రుల బృందం రాష్ట్ర స్థాయి నీటిపారుదల శాఖ ఉన్నతా ధికారులతో కలిసి పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనార్థం జిల్లాకు వచ్చిన మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మత్తు మొదలగు అంశాలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ ఈఎన్‌సి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లో మేడిగడ్డలోని ఒక ఫిల్లర్/పియర్ 1,256మీటర్ల వరకు కుంగిందని, డ్యామేజ్ ఇంకా నిర్ధారణ జరుగుతోందని, ఈ నిర్మాణం అనంతరం మరమ్మత్తులు లేదా పున:నిర్మాణం చేయాల్సి ఉందని, కొత్త గేట్లు కూడా అమర్చాల్సి ఉంటుందని నిపుణుల కమిటీ సూచించిందని ఈఎన్‌సి తెలిపారు. రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ హయంలో 38వేల కోట్లతో 16.40లక్షల ఎకరాల ఆయకట్టు అందించేందుకు ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టు ప్రణాళిక రూపొందించడం జరిగిందని, 11వేల కోట్లు సైతం ఖర్చు చేశామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టు ప్రణాళికను మేడిగడ్డ వద్దకు మార్చిందని, ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.95,000కోట్ల ఖర్చు చేసి, దాదాపు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు ఏర్పడిందని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రాజెక్టు అని చెప్పారు, అద్భుతం అన్నారని, కానీ మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ కావడం



దురదృష్టమని, అక్టోబర్ 21నాడు ప్రాజెక్టు పెద్ద శబ్దంతో కుంగడం జరిగిందని, ఆనాటి ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నోరు మెదపలేదని, ఎక్కడ రివ్యూ చేయలేదని, స్టేట్‌మెంట్ ఇవ్వలేదని అన్నారు. సిడబ్ల్యూసి ప్రాజెక్టు నిర్మాణానికి 80వేల కోట్లకు ఆమోదిస్తే ఇప్పుడు లక్షనర కోట్ల వరకు ఖర్చు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవటం, నష్టం వివరాలు ప్రజలకి వివ రించాలని ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని, రాష్ట్ర సంపద సక్రమంగా విని యోగించాలనే దృశ్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గోదావరి జలాలతో భూపాలపల్లి, పెద్దపల్లికి సాగునీరు, తాగునీరు అందించాలని, మంథని ప్రాంతం పూర్తి స్థాయిలో నష్టపోయిందని ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముంపు ప్రాంతాలను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంట్‌రెడ్డి మాట్లా డుతూ.. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్ట్ కట్టి ఉంటే తెలంగాణకు గ్రావిటీ ద్వారా సాగునీరు వచ్చి ఎంతో లాభ: జరిగేదని, గత ప్రభు త్వాల వైఫల్యాల వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని, పంపుహౌజ్‌లలో నాణ్యతలేని మోటర్లను బిగించారని, మంత్రి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబ oధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ..ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 148మీటర్లకే ఒప్పందం చేసుకున్నారని, 2022ఏప్రిల్ 28న మేడిగడ్డ బ్యారేజీలో సమస్య ఉందని, వెంటనే మరమ్మతులు చేసి ఉండే ఇలా అయ్యేది కాదని అన్నారు. టెండర్లులలో చూపిన ఆసక్తి నాణ్యతలో కానీ మరమ్మతులో కానీ ఎందుకు చూపలేదని, వీటన్నింటిపైన ఒకటో రెండో ఫిల్లర్లతో ఆగదని, రాఫ్ట్‌కింద ఉన్న ఇసుక ప్రపర్ చూసి ఉంటే ఇలా అయ్యేది కాదన్నారు. వరదలు వచ్చునప్పుడు స్టాప్‌లాక్ గేట్లు ఉందుకు పని చేయలేదని, పని చేయకపోతే అందుకు సంబంధించిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, ఉన్న నీటినే సక్రమంగా వాడలేనప్పుడు, పైపులైన్‌ల పనులు చేశారనే అంశాలపై తగిన చర్యలు చేపట్టారని అన్నారు. అనంతరం హైదరాబాద్‌కు సాయంత్రం 5గంటల 18నిమిషాలకు బయలుదేరారు. ఈకార్యక్రమంలో ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఈఎన్‌సి మురళీధర్ రావు, ఈఈ తిరుపతి రావు, ఆయా శాఖల అధికారులు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈ-కేవైసీతో ఇక్కట్లు



మొదటి పేజి తరువాయి

**తప్పుడు ప్రచారం : కె.చందన్‌కుమార్,డీఎస్‌వో**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే రాయితీ సిలిండర్‌కు ఈ-కేవైసీకి సంబంధం లేదని జిల్లా డీఎస్‌వో చందన్‌కుమార్ తెలిపారు. ఈ తప్పుడు ప్రచారమని పేర్కొన్నారు. ఇది నిరంతర పక్రియ అని తెలిపారు. వినియోగదారులు ఎలాంటి వదంతులు నమ్మొద్దని తెలిపారు.

## ప్రజాపాలనను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి వాకటి కరుణ**

**బల్దియా పరిధిలోని పలు ప్రజాపాలన కౌంటర్ల పరిశీలన**

*ప్రభాతవార్త, వరంగల్ :*

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ సెక్రటరీ, ప్రజాపాలన ఉమ్మడి వరంగల్ జిల్లా నోడల్ అధికారి వాకాటి కరుణ తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా హనుమకొండలోని 7వ డివిజన్‌లోని పబ్లిక్‌గార్డెన్‌లో, వరంగల్ జిల్లా జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 14వ డివిజన్ బాలాజీ నగర్,15వ డివిజన్‌లోని గొర్రెకుంటలోని గ్రామ పంచాయతీ వద్ద జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రక టించిన ఐదు గ్యారంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాల కార్య క్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. దరఖాస్తు దారులకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, ఏర్పాట్లను అధికారులను



అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వచ్చినప్పుడు ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్‌రిజ్వాన్ భాషా, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, అశ్విని తానాజి వాకడే, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, హనుమకొండ అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, బల్దియా అదనపు కమిషనర్ రవీందర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఆర్టీసీ బస్టాండ్‌ను ముట్టడించిన ఆటో డ్రైవర్లు

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం మహిలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో గిరాకీ లేక అనేక ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు ఆందోళనకు దిగుతున్నారు. ఈ క్రమంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు శుక్రవారం వరంగల్ బస్టాండ్‌ను ముట్టడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటోల్లో ప్రయాణించే వారు లేక బతుకుదెరువు కష్టమై కూలీ పనులకు వెళ్లాల్సి న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో ఫైనాన్స్ చెల్లించలేక, ఇల్లు గడవడమే కష్టంగా మారిందన్నారు. ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల జీవన భృతికింద నెలకు రూ.15000ల ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్ల సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ బాధ్యులు ఈసంవెల్లి సంజీవ, మంద శ్రీధర్‌రెడ్డి, మడికొండ బాబు, కలకొట్ల జయరాం, బొల్లం సంజీవ, బొల్లా ఈశ్వర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రజాపాలన ప్రత్యేక అధికారిణి వాకాటి కరుణ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



క్షేత్రస్థాయిలో ప్రజలు సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మహిళ శిశుసంక్షేమశాఖ కమిషనర్, ప్రజాపాలన ప్రత్యేక అధికారిని వాకాటి కరుణ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుఆర్‌లతో కలిసి జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంతో పాటు రఘునాథపల్లి మండలం, గోవర్ధనగిరిలలో కొన సాగుతున్న ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను సందర్శించారు. ఈసందర్భంగా ప్రజాపాలన ఆరుగ్యారంటీల దరఖాస్తు స్వీకరణ జనగామ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యల గురించి వాకాటి కరుణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులతో అందుతున్న సేవల గురించి ఎందుకోసం దరఖాస్తు చేసుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పకడ్బందీగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నామని, లబ్ధిదారులకు కావాల్సి న అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని ఆమెకు వివరించారు. ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణ, ఏదైనా సందేహాలు, సలహాలు, సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామని, ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్‌లోని నెంబర్ 8716293880లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారాం, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఏవో వినోద్‌కుమార్, స్థానిక ఎంపీడీవో, ఎమ్మార్వో సంబంధిత ప్రజాపాలన ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

*అనంతగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాత గోల్‌తండా, కిష్టాపురం గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షుడు చుండూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాపాలన ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపివో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, బాబునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ప్రజాపాలన కార్యక్రమం

*అనంతగిరి, డిసెంబర్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబానికి ప్రజాపాలన ధరఖాస్తులను అందజేయాలని కోరారు. ఈ కార ్యక్రమ ంలో ఎ ంపిడివో, ఇరిగేషన డీఈ, డిప్యూటీ తహసీల్దార్, ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎఎన్ఎం, పంచాయితీ కార్యదర్శి, అంగన్‌వాడీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాగులో పడి యువకులు మృతి

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

వాగులో పడి యువకులు మృతి చెందిన సంఘటన శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం..తాటిపాముల పవన్(27), సిరిమల్లె శ్రీకాంత్(18)లు ఉదయం గ్రామ శివారులో గల పెద్దవాగులో స్నానం చేయడానికి వాగులోకి దిగారు. వాగులోతు అంచనా వేయకుండా ముందుకు వెళ్లారు. ఈత రాకపోవడంతో నీళ్లలో మునిగి మృత్యువాత పడ్డారు. వేములపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల




సుధాకర్-రమాదేవి దంపతులిద్దరు వరంగల్‌కి బతుకెదురువు కోసం వెళ్లారు. గ్రామంలో జరిగే సంవత్సరికానికి హాజరయ్యారు. మృతుడు తాటిపాముల పవన్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.




కరీంగనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సిరిమల్లె రమేష-స్వరూప దంపతుల కుమారుడు శ్రీకాంత్ మృత్యువాతపడ్డాడు. ఇద్దరు యువకుల మృతితో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జే.శ్రీధర్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ప్రజాపాలన కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భాగస్వాములవ్వాలి

–మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీ ప్రజా పాలన కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు భాగస్వాములవ్వాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అక్ష్యరాస్యత సమస్య ఉందన్నారు.స్థానిక సంస్థల్లో మన పార్టీ ప్రాతినిధ్యమే 9 శాతం ఉంద న్నారు. కాబట్టి ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ 6 గ్యారంటీ అప్లికేషన్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులై ప్రజలకు సహాకారం అందజేయాలన్నారు.6 గ్యారంటీల అప్లికేషన్ విషయంలో ప్రభుత్వం గందరగోళం వ్యవహరిస్తుందన్నారు.కావున ప్రజలకు అవగాహన కల్గించండి,సహాకారం అందజేయాలన్నారు.యాసంగి పంట పెట్టుబడి సాయం కింద రైతుబంధు వెంటనే రైతులకు అందజేయాలన్నారు.100 రోజుల్లో గ్యారంటీ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది.కాబట్టి ఆ 6 గ్యారంటీలను అమలు చేయకుంటే పోరాటానికి సైతం మనం సిద్దంగా ఉంటామనే విషయాన్ని తెలియజేయాలన్నారు.

## ఫంక్షన్‌హాల్ నిర్మించాలంటూ వినతిపత్రం



**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఫంక్షన్‌హాల్ నిర్మించా లంటూ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సొసైటి సీఈవో రవికి వినతిపత్రం అందించారు. ఇటీవలే కొంత మంది వ్యక్తులు సొసైటి నిధులతో నిర్మాణాలు చేయద్దంటూ వినతిపత్రం ఇచ్చిన దానిని వారు తీవ్రంగా ఖండించారు. ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేయడం వల్ల సొసైటికి ఆధాయంతో పాటు ఈ ప్రాంత రైతులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేవలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన కమీషన్ డబ్బులతోనే నిర్మాణాలు చేస్తారన్నారు. అంతేతప్పా మరికొంత మంది వ్యక్తులు నిర్మాణాలు అడ్డుకోవడం సరికాదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, ఉప్పరపల్లి ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, కేతిడి జూపాల్‌రెడ్డి, అన్వేష్, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలి

– తహసీల్దార్ రాజేష్

**నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీ పథకాలను పొందేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని ఆ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలని తహసీల్దార్ రాజేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోవిందాపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దరఖాస్తులు స్వీకరించే విషయంలో అధికారులు పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. శుక్రవారం జరిగిన రెండో రోజు ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని ముచ్చింపుల, ముచ్చింపులతండా, గోవిందాపురం, ఆసరవెల్లి, గొల్లపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల ఇంచార్జిలు నిర్వహించి స్థానిక ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతి కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సాయం

**హసన్ పర్తి ప్రభాతవార్త:**



హసన్ పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వక్కెల్లి సాంబయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ ఉప సర్పంచ్ యుగంధర్ యాదవ్ సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్ధిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని ఇచ్చినట్లు మృతుడి కుటుంబ బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా యుగంధర్ మృతి సందర్భంగా కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలిగిస్తూ, ఎలాంటి ఆపద వచ్చిన తాను ముందు ఉంటానని వారికి భరోసా ఇచ్చాడు. అదేవిధంగా గ్రామంలో ఉన్న సేవా భావం కలిగిన వ్యక్తులు చితికిన కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**హసన్ పర్తి ప్రభాతవార్త:**



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి పారిశుద్ధ్య కార్మికులు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. దివంగత నాయకుడు నాగమల్ల సురేష్ మూడవ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ హాజరై కార్మికులకు చీరలను పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత.. నాగమల్ల సురేష్ హసన్ పర్తి రాజకీయాలను 30 ఏళ్లుగా శాసించాడని, ప్రజల యొక్క నాడీ తెలిసిన నాయకుడిగా పేరు పొందాడని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో పోతరాజు ప్రభాకర్, రవి ప్రసాద్, పుల్లా రవీందర్, పిట్టల కుమారస్వామి, పావుశెట్టి శ్రీధర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, దాడి సాంబయ్య, మేకల హరి, మైకెల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చిట్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త**

మండలంలోని జడల్‌పేట, చింతకుటం రామయ్యపల్లి గ్రామాలలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నల్ల వెంకట నరసమ్మ, సీనీయర్ నాయకులు బుట్టి ఉపేందర్ తండ్రి బుట్టి మల్లయ్య కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటు ందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బోడమాణిక్యతండా గ్రామానికి చెందిన బోడ సురేష్ గతంలో విద్యుత్ ప్రమాదానికి గురై మృతిచెందారు. పార్టీలో సురేష్‌కు సాదారణ సభ్యత్వం కలిగి ఉన్నాడు. కాగా ప్రమాదబీమా ద్వారా మంజూరి అయిన రూపాయలు 2లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే బాదిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలు నాయకులంతా ఐక్యతను చాటుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, నామాల సత్యనారాయణ, బండి రమేష్, రాయిడి రవీందర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో అభ్యాసన సామార్థ్యాలను పెంపొందించాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యాసన సమార్థ్యాలు పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ ఉన్నత విద్యా కార్యక్రమాలపై శుక్రవారం సమిక్షా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర పరిశీలక బృందం సభ్యులు పరమేశ్వర్ స్వామిలు పలు అంశాలపైన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. రికార్డులు, రిజిస్టర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయుల పనితీరును బట్టే విద్యార్థుల భవిష్యత్ ఆదారపడి ఉంటుందన్నారు. కాగా ఒక్కో తరగతికి గ్రంథాలయం పిరియెడ్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది సిఆర్‌పిలు పాల్గొన్నారు.



# దరఖాస్తుల స్వీకరణ సమర్ధవంతంగా నిర్వహించాలి

**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ప్రభుత్వం నుండి లబ్ధిపొందేందుకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలని నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, పాపయ్యపేట, గొల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాలను సందర్శించిన ఆర్డీవో కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీల వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలన్నారు. ఇందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాలన్నారు. దరఖాస్తు పత్రాలు ప్రతి కుటుంబానికి ముందుగానే పంపిణి చేయాలన్నారు. అలాగే గ్రామంలో దండోరా చేపట్టాలన్నారు. యంత్రాంగం సమయపాలన పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అనుముల కుమారస్వామి, ఉప్పరి లక్ష్మి, రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్




బాలకిషన్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రాజుతో పాటు పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం..

-ఆరుగ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం, ఆగష్టు 29, ప్రభాతవార్త**

పేద ప్రజల పోఆన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అరు గ్యారంటీలు ప్రతి ఒక్క అర్హులైన లబ్దిదారునికి అందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని బుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీల పథకాలు ప్రతి ఒక్క లబ్దిదారునికి అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని అన్నారు. శుక్రవారం బుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో 6గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ పిడి



పురుషోత్తం, తాసీల్దార్ సతీష్ కుమార్, యంపిడిఓ లెక్కల అరుంధతి, మండల కో-ఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఎండి చోటేమియా, సర్పంచ్ గండ్ర ఆగమరావు, ఉపసర్పంచ్ మల్లవేన రవి, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, నాయకులు సంపత్ రావు, భాస్కర్ రావు, మాల భద్రయ్య, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలనలో దరఖాస్తు ఫారం అందుబాటులో లేదు..!

-గందరగోళ పరిస్థితిలో ప్రజాపాలన గ్రామసభ

-జవాబుదారితనంగా ఉండే అధికారుల తీరు పట్ల సర్వత్ర విమర్శలు

-తాడిచర్లలో దరఖాస్తు ఫారం లేక ప్రజల ఇబ్బందులు

**మల్హర్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాలలో శుక్రవారం రెండోరోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలకేంద్రమైన తాడిచర్లలో అధికారుల సమన్వయలోపంతో ప్రజలను ఇబ్బందికి



గురిచేశారు. తాడిచర్లలో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం ఉంటుందని, ప్రజలందరూ హాజరు కావాలని, గ్రామంలో చాటింపు వేసిన అది .కారులు గ్రామంలోని కుటుంబాల సంఖ్యకు తగ్గట్లుగా దరఖాస్తు పారంలు అందుబాటులో ఉంచకపోవడంతో ఆందోళనకు గురైన ప్రజలు దరఖాస్తు ఫారంల కోసం ఒకేసారి ఎగబడడంతో గందగోళ పరిస్థితి నెలకొంది. గ్రామంలో ప్రాంతాల వారీగా ఆరు సబ్‌సెంటర్‌లను ఏర్పాటు చేశామని చెప్పిన అధికారులు మధ్యాహ్నం 12గంటలైనా అక్కడ ఎవరూ అందుబాటులో లేకపోవడం విశేషం. ఇట్టి విషయం గురించి మండల ప్రత్యేకాధికారి అవినాష్‌ని సంప్రదించగా ప్రజలు ఆందోళన చెందవద్దని జనవరి 6వ తేదీ వరకు సమయం ఉంటుందని దరఖాస్తు ఫారంలు అందరికీ అందుబాటులో ఉంచుతామని కితాబిచ్చారు.

## ఆరు గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తు చేసుకోండి

-జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ

-రెండవ రోజు కొనసాగిన దరఖాస్తులు



**చిట్యాల, ఆగష్టు 29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరిచేందుకు 6గ్యారంటీల పథకాల అమలు కోసం చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండలంలో జోరుగా కొనసాగుతుంది. శుక్రవారం మండలంలోని గుంటూరుపల్లి, అందుకుతండా, గిద్దెముత్తారం, వెంచరామి, కాల్వపల్లి గ్రామాలలో చేపట్టిన దరఖాస్తుల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రెండవ రోజు చేపట్టిన కార్యక్రమానికి మొత్తం 665మంది లబ్దిదారులు దరఖాస్తులు సమర్పించినట్లుగా జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ తెలిపారు. ఐదు గ్రామాలలో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, యంపిడిఓ రామయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అనిల్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ రవికుమార్, యంపిఓ రామ కృష్ణ, ఏఎస్ఓ సాయి కిరణ్, తాసీల్దార్ కార్యాలయ అధికారి ప్రేమ్ కుమార్, సర్పంచ్‌లు పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, భాస్కర్, పులి సునీత - అంజిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల జాబితా విడుదల..

-అదనపు కలెక్టర్ సమక్షంలో గ్రామసభ



**మల్హర్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని ఉమ్మడి పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని తీగలవాగు ప్రాజెక్టులో భూమి కోల్పోయిన కుటుంబాల వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో తాసీల్దార్ శ్రీనివాస్ చదివి వినిపించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..గతంలో చేసిన ఎస్ఇసి సర్వే ఆధారంగా జాబితా విడుదల చేయడం జరిగిందని, ఇట్టి వివరాలలో లెఆంటి అభ్యంతరాలు ఉన్న తెలపాలని అన్నారు. అయితే జాబితాలో తమ కుటుంబ సభ్యుల పేర్లు చేర్చాలని లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, తాసీల్దార్ శ్రీనివాస్, యంపిడిఓ నరసింహ మూర్తి, ఇరిగేషన్ డిఈ మధుసూదన్, ఏఈ రంజిత్, గిర్ధావరి సరిత, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, సర్వేయర్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ మధు, పంచాయతీ కార్యదర్శి సునీత, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఐదు గ్యారంటీలపై దరఖాస్తుల స్వీకరణ

**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా ఐదు గ్యారంటీల అమలు కోసం శుక్రవారం మండలంలోని ఆరు గ్రామపంచాయతీల యందు గ్రామసభలు, దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను కొనసాగి ంచారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 8గంటల నుండి మండలంలోని నస్తూర్‌పల్లి, గుమ్మల్లపల్లి, విలాసాగర్, ఆదివారంపేట, శంకరాంపల్లి, కొత్తపల్లి గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీం లీడర్స్ ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. శంకరాంపల్లిలో ఎంపిపి పంతకాని సమ్మయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రభుత్వ పథకాలను అమలు చేయడం కోసం ప్రభుత్వం గ్రామసభలను ఏర్పాటు చేసిందని, కావున ప్రతి ఒక్కరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం గ్రామ పంచాయతీలలో 1559 దరఖాస్తులను స్వీకరించినట్లు యంపిడిఓ శంకర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, డిఈ రమేష్, ఏఈ రాజశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

-ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు

**మల్హర్‌రావు, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ ఆవరణలో రెండవరోజు ప్రజాపాలన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఎంపిపి మలహల్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుండి అందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయని, జనవరి ఆరవ తేదీ వరకు ఆరు గ్యారంటీల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ప్రజలు ఎంలాటి ఆందోళన చెందవలసిని అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో యంపిడిఓ నరసింహా మూర్తి, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి జే.శేఖర్, గ్రామ ప్రత్యేకాధికారి శివ, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# దళితబంధు సాధన సమితి ఏర్పాటు

**కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలకు సంబంధించిన దళితబంధు సాధనసమితి కమిటీని శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ఎల్‌జి గార్డెన్‌లో ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా రామిళ్ల కిరణ్, ఉపాధ్యక్షులుగా వేంనూరి జక్కన్న, మధు, ప్రధాన కార్యదర్శిగా నాగుల్ల సంపత్, గౌరవ సలహాదారుగా పంతకాని



సడవలి, మహిళ అధ్యక్షురాలుగా మమత, అధికార ప్రతినిధిగా(సెక్రటరీ జనరల్) జక్కు శ్రావణ్‌లను, అదేవిధంగా అన్ని మండలాల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దళితబంధుకు సంబంధించిన నిధులను జిల్లా అధికారుల అకౌంట్లలో వేసిన డబ్బుని దళితలమైన మాకు దక్కాలని, ఏ ప్రభుత్వం వచ్చినా మోసపోయింది దళిత జాతేనని, ప్రభుత్వాలకి ఎంత చేసినా అణగారిన వర్గాలుగానే ఉంటామని కావున దళితబంధు సాధించేందుకు ఉద్యమమే శరణ్యమని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

-తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సంతోష్

**మహాముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహాముత్తారం శాఖ మేనేజర్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని స్థంభంపల్లి(పిపి) గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్‌సేవలు, ఉపయోగాలు, ఇన్సూరెన్స్, సైబర్ క్రైమ్స్ గురించి కళాజాత బృందంచే మ్యాజిక్ చేస్తూ వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ సంతోష్, ఎఫ్ఓ రోహన్, కళాజాత బృందం విజయ్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకృష్ణ, రాజేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది

-వరంగల్ పశ్చి శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:

అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తామని వాగ్దానం చేసిన నేపథ్యంలో ప్రజాపాలన పేరుతో లబ్ధిదారుల నుండి ప్రజాపాలన దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని హన్మకొండ 6వ డివిజన్‌లో కుమారపల్లి మార్కెట్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వ మని, వారి ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వ మని, గతంలో మాదిరిగా ఇష్టారాజ్య పాలన కుదరదు ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత మాపై ఉంది. అధికార యంత్రాంగమంత సమన్వయంతో పని చేసి సహకరించాలని అన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని, ప్రతి సమస్యపై స్పందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అగర్రిది శివాజీ, జిల్లా ఓబిసి డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, ఏదులాపురం లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నల్ల సత్యనారాయణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.






## కేయూ విద్యార్థి ఉద్యమ నాయకుల కేసుల వివరాలు ఇవ్వండి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :



కేయూ విద్యార్థి ఉద్యమకారులు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్‌ను కమిషనర్ ఆఫీసులో కలిసి ఉద్యమ కాలంలో కేయూ విద్యార్థులపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కేయూ కేంద్రంగా పనిచేసిన విద్యార్థి ఉద్యమకారులపై నమోదైన కేసుల వివరాలు అందుబాటులో లేకుండా చాలామంది విద్యార్థి ఉద్యమకారులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి ఉద్యమకారులను గుర్తించి వివిధ ప్రభుత్వ పథకాలలో అవకాశాలు కల్పించడం స్వాగతిస్తున్నామన్నారు. వివిధ పోలీస్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న హౌస్ ఆఫీసర్లు కూడా విద్యార్థి ఉద్యమకారుల కేసుల వివరాలను అందించాల్సిందిగా విన్నవించారు. ఈవినతిపై సీపీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో కేయూ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకులు డా.సాదు రాజేష్, డా.ఫిరోజ్‌పాషా, డా.సయ్యద్ వలీవుల్లా ఖాద్రి, జోరిక రమేష్ పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 49మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 49మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ జిల్లాలో 45మంది, వరంగల్ జిల్లాలో ఇద్దరు, ఖమ్మం జిల్లాలో ఇద్దరు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.తిరుమలదేవి తెలిపారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికై ధరఖాస్తుల ఆహ్వానం

ఎల్కతుర్తి ప్రభాతవార్త :

మండల కేంద్రంలో హన్మకొండ జిల్లాలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ కే.సంధ్యారాణి శుక్రవారం పత్రిక ప్రకటనల ద్వారా తెలియజేశారు. కావున అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ కేటగిరిలకు చెందిన విద్యార్థులు గురుకుల పాఠశాలల ప్రవేశాల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 18వ తేదీ నుండి జనవరి 06వ తేదీ వరకు రూ.100ల రుసుము చెల్లించి ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2023 -2024వ సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అర్హులని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన

ఎల్కతుర్తి ప్రభాతవార్త :



మండల పరిధిలోని గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులు నిర్వహించారు. గుంటూరుపల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ జగత్‌సింగ్ స్పెషల్ ఆఫీసర్ ఎం.డీ.మైనింగ్ అధికారి నర్సిరెడ్డి పర్యవేక్షణలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదిరెడ్డి అశోక్, ఉపసర్పంచ్ కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కృష్ణమూర్తి, హోంగార్డ్ ఎం.డీ అక్బర్, కుమారస్వామి, పీఏసీఎస్ ఈ.నర్సింహారెడ్డి, పీ.యం.ఏ రవీందర్, ఏఈ ఓటు, రాజా, రోజా, మంత్రి రవికుమార్, సుభాష్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆషా వర్కర్లు, పాల్గొన్నారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగిన మహిళ


పర్వతగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మనస్థాపానికి గురైన ఓ మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ఒడిగట్టిన సంఘటన మండలంలోని రోల్లకల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. భూవివాదం విషయంలో ఇదే గ్రామానికి చెందిన నాగపూరి లింగం అతని భార్య నాగపూరి అరుణ ఇరువురు బుధవారం మద్ది రజిత ఇంటి వద్దకు వెళ్లి నీచమైన మాటలు తిట్టి అవమానించి మాట్లాడగా వారి మాటలు భరించలేక అవమాన భారంతో రజిత తన ఇంట్లో గల మోనోక్రోటోఫాస్ పురుగుల మందు త్రాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం రోహిణి హాస్పిటల్ హనుమకొండకు తరలించారు. ప్రస్తుతం ఆమె యొక్క పరిస్థితి విషమంగా ఉంది. అన్న సోల్తి రాజుకు ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరభద్ర రావు కేసు దర్యాప్తు చేపట్టి సదరు నాగపురి రాజు, అరుణను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## రైతు బంధును వెంటనే విడుదల చేయాలి

-రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్

ఎల్కతుర్తి ప్రభాతవార్త :



రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని మండల అరె సంఘం నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర రైతాంగం యాసంగి పంట రైతు బంధు డబ్బుల కోసం చూస్తున్నారని, రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేయాలని కానీ, పక్షపాతిగా ఉండకూడదని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలకు రైతులు అప్పుల పాలు అవుతూ విత్తనాలను కొనే పరిస్థితి లేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొత్త చట్టాలు తీసుకువచ్చి రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేయాలని విన్నవించారు.

## అర్హులైన దరఖాస్తు దారులైన వారికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్త-సుబేదారి:



అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తామని వాగ్దానం చేసిన నేపథ్యంలో ప్రజాపాలన పేరుతో లబ్ధిదారుల నుండి ప్రజాపాలన దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు ఏ ఇబ్బందులు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రతి సమస్యపై స్పందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. అర్హులైన దరఖాస్తులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఏ ఒక్కరూ ఆందోళన చెందే అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, అదేవిధంగా మెరుగైన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా అమలు చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 హామీలను అమలు చేస్తోందని, ప్రజలకు హామీనివ్వడం జరిగింది. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.

## గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రభాతవార్త- సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులో ఉన్న విష్ణుప్రియ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన కార్యకర్తలు బూత్ ఏజెంట్స్ ప్రజలు ముఖ్య నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణగా ఉంటూ నా గెలుపు కోసం పార్టీ కోసం కష్టాపడ్డారు. వారందరికి నేను ధన్యవాదాలు తెలియజేశారు. నేను గతంలోనే చెప్పడం జరిగింది.

## ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌లో పత్రాల సమర్పణ



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :

కేయూ ఆడిటోరియంలో రెండవరోజు 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెషన్‌లో ముఖ్యంగా మూడు సమాంతర సెషన్‌లలో డెలిగేట్స్, పరిశోధకులు, చరిత్రకారులు పత్రాల సమర్పణతోపాటు చర్చల్లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి సమాంతర సెషన్ దళిత్ హిస్టరీ పానెల్‌లో ఆచార్య బి.రామచందర్‌రెడ్డి చైర్‌గా రూట్స్ ఆఫ్ ఇండియన్ సబల్టన్ లేబర్ ట్రాజెక్టరీస్ ఆఫ్ కాస్ట్ అక్యుపేషనల్ పాటెర్న్స్ అండ్ ది మార్జినలైజ్డ్ అనే అంశంపై ఒక ప్రత్యేక పానెల్ సెషన్ జరిగింది. ఇందులో మొత్తం 22మంది పరిశోధకులు పత్రాలు సమర్పించారు. రెండవ సమాంతర సెషన్ అలీఘర్ హిస్టోరియన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన సెషన్‌లో పదికిపైగా పరిశోధకులు తమపత్రాలు సమర్పించారు. డెక్కన్ ప్రాంత సంస్కృతి, సాంప్రదా యాలలో వస్తున్న మార్పులపై 12మంది పరిశోధకులు తమపత్రాలు సమర్పించారు. ఆచార్య ప్రభాత్ పట్నానాయక్, ఆచార్య జాఫ్రి, ఆచార్యరాజేష్, ఆచార్య హుస్సేన్, ఆచార్య జేబారాజా పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హన్మకొండ, డిసెంబరు 29 ప్రభాతవార్త :

వచ్చే 2024-25 విద్యాసంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023-24విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదివి ఉండాలని, విద్యార్థులకు ప్రవేశపరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారని, అర్హులైన అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని, జనవరి 6వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫిబ్రవరి 11న నిర్వహిస్తారని, పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను చూసుకోవాలని తెలిపారు.

## గాంధీనగర్‌లో రోడ్డు ప్రమాదం

–జీప్ ఢీకొని బాలికకు గాయాలు



గణపురం, ఆగష్టు 29, ప్రభాతవార్త

మండలంలోని గాంధీనగర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జీపు ఢీకొని మూడేళ్ల బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం..రొయ్యూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీకాంత్ తన మూడేళ్ల కూతురైన రిశ్వితతో కలిసి తమ దగ్గరి బంధువైన గాంధీనగర్‌కు చెందిన మర్రి భిక్షపతి ఇంటికి శుభకార్యానికి హాజరయ్యారు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం గాంధీనగర్‌లోని కిరాణ దుకాణం వద్దకు వచ్చి వెల్తున్న రిశ్వితను జీపు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలికను చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. బాలిక బంధువులు గణపురం పోలీస్ స్టేషన్‌లె ఫిర్యాదు చేశారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా పీడీయాట్రిక్ స్టరీ డే



ప్రభాతవార్త– బాలసముద్రం:

కాకతీయ మెడికల్ కాలేజి ఆవరణంలో గల పీఎంఎస్ఎస్‌వై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా పీడియాట్రిక్ సర్జరి డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్ సర్జరీ హెచ్‌వోడీ డా.టి.అనిల్ బాలరాజు కేక్ కట్ చేసి అక్కడ ఉన్న పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పవన్‌రావు, హాస్పిటల్ ఆర్ఎంవోలు డాక్టర్ అభిలాష్, దీపక్‌రెడ్డి, హాస్పిటల్‌నర్సింగ్, సూపరిండెంట్ సుశీల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బీ.ఎల్,వర్మని సన్మానించిన రావు పద్మ



ప్రభాతవార్త– బాలసముద్రం:

వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా హనుమకొండ వరంగల్ జిల్లాలో 3 రోజుల పర్యటన నిమిత్తం హనుమకొండ జిల్లాకి విచ్చేసిన కేంద్రమంత్రి బీఎల్.వర్మని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, సెన్సార్ బోర్డు సభ్యులు తోపుచర్ల మధుసూధన్‌రావు, జిల్ల ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్‌గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు వద్దు బుక్స్ ఇస్తే ముద్దు

–ఎమ్మెల్యే నాగరాజు వినూత్న ఆలోచన



హసన్ పర్తి ప్రభాతవార్త:

వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు తన వద్దకు వచ్చే నాయకులను బొకేలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే బుకన్స్ తో కానీ పెన్నులతో కానీ రావాలని అన్నాడు. ఎమ్మెల్యే నాగరాజు చేసిన వినుకునమైన ఆలోచనను శుక్రవారం హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామ ప్రజలు ఆచరణ సాధ్యం చేశారు. సీతంపేటలో జరిగే ప్రజా పాలన అభయహస్తం పత్రాలను ఇచ్చే కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు వస్తున్నట్లు తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బుక్స్, పెన్ను ప్యాకెట్లతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దీన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తనను కలవడానికి వచ్చినప్పుడు కానీ, నేను గ్రామాల్లోకి వచ్చినప్పుడు కానీ అనవసరమైన బొకేలను కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే బుక్స్‌ను గాని, పెన్నులను గాని ఇతర ఉపయోగవస్తువలను ఇచ్చినట్లయితే పిల్లలకు అందజేసి వారి అభివృద్ధికి తోడ్పడుదామని హితవు పలికారు. మొదటిసారిగా గ్రామానికి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు బుక్స్‌తో స్వాగతం పలికడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపాడు. సీతంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సపరిపాలనే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

–ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడమే ధ్యేయం

–మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి



పరకాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త

సుపరిపాలన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోందని,ఆరు గ్యారంటీ పథకాలు కూడా మంచి కార్యక్రమాన్ని పరకాల మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి తెలిపారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 5, 10, 16, 18 వాటిలలో ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు.(డిసెంబర్ 31, జనవరి1 సెలవు రోజులు మినహా) అభయహస్తం 6 గ్యారంటీల కొరకు కుటుంబం నుండి ఒకే దరఖాస్తు మాత్రమే సమర్పించాలన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డులలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి,రసీదు పొందాలని పేర్కొన్నారు.రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలనే నిబంధన లేదని,ఆధార్ కార్డ్ జిరాక్స్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని,వదంతులు నమ్మవద్దని అందజేసిన ప్రతి దరఖాస్తు రశీదు,దరఖాస్తు నంబర్ భద్రపరచుకోవాలన్నారు.పేదవారికి ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాపాలన ఉద్దేశమన్నారు.ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం,పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం గ్యారెంటీలను అమలు చేశామన్నారు.అర్హత ఉన్న పేదవారందరికీ ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, గొర్రె స్రవంతి, రాజు, బండ రమాదేవి, సారంగపాణి, ట్రాన్స్‌కో ఏఈ సత్యనారాయణ, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్‌మెన్ శ్రీనివాస్, శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని శివాజీనగర్, పీజీతండా, నారాయణతండా, స్వామిరావుపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులై ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలన్నారు. ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లింగంపెల్లి ఉమారవీందర్, కొర్ర మధు, రూరల్ సిఐ కిషన్, ఎస్ఐ పరమేష్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, అంగన్వాడి సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏఇ సురేష్, ఏపిఎం రాజ్‌కుమార్, ఎఇవో రాజేష్, పంచాయతీ కార్యదర్శులు వినోద్‌కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజు అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీస్త్రీలకు న్యూట్రీషన్ కిట్లను శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం, నాణ్యమైన వైద్యం అందిస్తుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోకుండా అందుబాటులో ఉన్న ఆసుపత్రికి రావాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు, మంజుల, ఏఎన్ఎం సరిత, ఫార్మసిస్టు రమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో కొనసాగుతున్న దరఖాస్తుల వెల్లువ

మహముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండల్ పరిధిలోని 5గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 5గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. మహముత్తారం, యామన్‌పల్లిలో ఎంపిపి రత్నం సుబద్ర, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, మండల కో–ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, యంపిఓ యం.శ్రీనివాస్ రావు, బోర్లగూడెంలో తాసీల్దార్ డి.శ్రీనివాసరావు, నల్లగుంట మీనాజీపేటలో పంచాయతీరాజ్ ఏఈ యం.రమేష్ బాబు, ములుగుపల్లిలో వ్యవసాయ శాఖ అధికారి కల్వల సతీష్‌లు ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, యంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడారం పనులపై నిర్లక్ష్యమెందుకో..?

**-టెండర్లు పూర్తి అయినప్పటికి జాడలేని పనులు -గుంతలు పడిన రోడ్లతో వాహనదారుల అవస్థలు -కాంట్రాక్టర్లకు అధికారులకు ఒప్పందాలు కుదరలేదేమో.. -నిర్లక్ష్యపు బాటలోనే సాగునీటి శాఖ అధికారులు -భక్తుల రద్దీ వారానికే పెరగడంతో కిటకిట లాడిన మేడారం**



**మేడారం, ప్రభాతవార్త :**
మేడారం పనులపై నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పొరుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది మేడారానికి చీమలదారను తలపించే విధంగా వస్తున్నారు. భక్తుల రాకతో గద్దెల ప్రాంతం అంతా కిటకిటలాడుతుంది. రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా మారాయి. వాహనాలు నడవలేని విదంగా ప్రమాదకరంగా ఉన్నాయి. అయినప్పటికి భక్తుల రాక తగ్గడం లేదంటున్నారు. ఏటూరునాగారం, తాడ్వాయి మీదుగా జాతరను సందర్శిస్తున్నారు. శివరాంసాగర్ చెరువు నుండి ఆర్టీసీ వై.జంక్షన్ వరకు రోడ్డుపై గుంతలు పడ్డాయి. వై.జంక్షన్‌లో సైతం మామూలుగా రోడ్డంతా కొట్టుకుపోయింది. అదేవిధంగా పస్ర నుండి నార్లాపురం మీదుగా వస్తున్న వాహనాలకు వెంగళాపురం, నార్లాపురం వంతెన వద్ద చింతల క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డంతా కొట్టుకుపోయింది. వాహనదారులకు అవస్థలు తప్పడం లేదంటున్నారు. జాతర సమీపిస్తుందని తెలిపినప్పటికి అధికారులకు చీమ కుట్టినట్లుగా లేకపోయిందంటున్నారు. జంపన్నవాగులో భక్తులు స్నానాలు చేసేందుకు నల్లాలు ఏర్పాటు చేయలేదు. వాగులో కొద్దిపాటి నీళ్లల్లో స్నానాలు చేస్తున్నారు. త్రాగునీరు లేక దాహంతో అలమటిస్తున్నారు. పారిశుద్ధ్యం పేరుకుపోయింది. చెత్తా చెదారంలోనే భక్తులు వంట వార్పు చేస్తున్నారు. అధికారులు మాత్రం జాతర వైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు.

# నార్లాపూర్ యువతి కిడ్నాప్ యత్నం కేసులో ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలింపు

**తాడ్వాయి ప్రభాతవార్త:**
నార్లాపూర్ గ్రామానికి చెందిన యువతిని అదే గ్రామానికి చెందిన నిందితుడు పైడిపల్లి అశోక్ యువతిని గత కొంతకాలంగా ప్రేమిస్తున్నానని వెంటపడుతూ నువ్వు నాతో రావాలని చెప్పి వేధిస్తూ వెంటపడుతూ ఉండేవాడు. క్రమంలో ఈనెల 20న ఉదయం తొమ్మిదిన్నర గంటలకు యువతిని కిడ్నాప్ చేయాలని ఉద్దేశంతో యువతి తన ఆవులను మందలో తోలి వస్తున్న క్రమంలో నిందితుడు పైడిపల్లి అశోక్, కారు డ్రైవర్ చింతల హరీష్‌లు కలిసి కారు నెంబర్ టీఎస్ 24 ఎఫ్



0699 గల దానిలో ఆమెను వెనకాల వెంబడించి కారు ఆపి యువతిని కారులో బలవంతంగా ఎక్కించుకొని కారులో వెళ్తుండగా గ్రామస్తులు చూడగా ఈ విషయం ఎక్కడ యువతి కుటుంబ సభ్యులకు చెప్తారు అనే భయంతో నిందితులు పస్ర సమీపంలోని దయ్యాలవాగు వద్ద యువతిని కారు దింపి అక్కడి నుండి ములుగు హనుమకొండ మీదుగా హైదరాబాద్ వెళ్లడం జరిగింది. అనంతరం వారికి వారి మీద కేసైన విషయం తెలుసుకొని హైదరాబాదులో తిరుగుతూ ఉండి శుక్రవారం తెల్లవార ఝామను హైద రాబాద్ నుండి బయలుదేరి భద్రాచలం వైపుకు వెళుతుండగా మార్గమధ్యంలో తాడ్వాయిలోని మేడారం ఆర్చ్ వద్ద ఎస్ఎస్ తాడ్వాయి పోలీస్ వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు వారు ప్రయాణిస్తున్న కారును ఆపి దిగి పారిపోవుటకు ప్రయత్నించగా పట్టుకొని రిమాండ్ నిమిత్తం ములుగు జేఎఫ్‌సీఎం కోర్టుకు తరలించారు.

# అందరికీ సేవా భావంగా జీవించడమే ఆ ఇద్దరి పెద్దల లక్షణం

**-ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి ఎత్తి వెంకటనర్సయ్య సేవలు మరువలేనివి -తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సేవకు అంకితం అయిన మడే పూర్ణిమ -పులుసం సమ్మయ్య, ఎత్తి వెంకట నర్సయ్య రాజకీయంలో చెరగని చరిత్ర -ప్రజల సేవ కోసం రాజకీయాల్లోకి ఎట్టి వెంకన్న పయనం**



**మేడారం, ప్రభాతవార్త :**
ఏజెన్సీ ప్రాంతంలో సేవా భావంగా జీవించడమే ఆ ఇద్దరి పెద్ద మనుషుల లక్ష్యమని శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం భూపతిపురం గ్రామానికి చెందిన ఎట్టి వెంకట నర్సయ్య 20 ఏండ్లుగా ప్రజలకు సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. తండ్రిబాటలో కూతురు నడుస్తూ ఎట్టి పూర్ణిమ రాజకీయాల్లోకి వచ్చింది. ఎట్టి వాళ్ల ఆడబిడ్డగా, మడె వంశస్తులుగా ఎదుగుతుంది. మడే పూర్ణిమ భిక్షపతి కలిసి ములుగు, భూపాలపల్లి జిల్లాలో న్యాయసేవా కమిటీ జిల్లా అధ్యక్షురాలుగా పనిచేస్తుంది. తండ్రి బాటలో నడుస్తూ తనదైన శైలిలో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షిస్తున్నారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, గిరిజన సంఘం నాయకుడు మంత్రి సీతక్క వీళ్ల సేవలను కొనియాడారు. అదేవిధంగా ఇదే మండలంలోని పొంబాపురం గ్రామస్తుడు కొలుసం సమ్మయ్య టీడీపీలో చాలా కాలంగా వివిధ పెద్ద పదవులను చేపట్టి కీర్తి ప్రతిష్టలు పొందారు. ఈ ఇద్దరి పెద్ద మనుషులు అన్ని వర్గాల ప్రజలకు సేవా భావంగా జీవించారని అన్నారు.

**-ఎంపీ టిక్కెట్ కోసం ఎట్టి వెంకన్న ప్రయత్నాలు**

రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎంపీ టికెట్ కోసం ఎట్టి వెంకన్న ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పులుసం సమ్మయ్య అల్లుడైన ఎట్టి వెంకన్న మామ బాటలో నడుస్తూ ప్రజలకు సేవ చేద్దామనే దృక్పథంతో ఉన్నారు. ఎట్టి నిర్మల వెంకన్న ఆశయ సాధనగా అడుగులు ముందుకు వేస్తున్నారు. శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి శుక్రవారం ములుగు రాగానే ఆమెను కలుసుకుని శాలువాతో సన్మానించారు. పలువురు గిరిజన సంఘాల నాయకులు కూడా సీతక్కను సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ విషయాన్ని కూడా ఆమె దృష్టికి తెచ్చారు. ఎట్టి వెంకట నర్సయ్య, పులుసం సమ్మయ్య రాజకీయ చతురత కల వారిని మంత్రి ఆ ఇద్దరి నాయకులను కొనియాడారు. ఎట్టి వెంకన్న చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని సీఎం దృష్టికి తీసుకువెళ్తానని, తమ వంతు ప్రయత్నంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం సుధాకర్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు, కోయదొరల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బుగ్గ బాబుదొర, తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా నాయకులు గరిగె రమేష్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మడె పూర్ణిమ బిక్షపతి, గూడూరు కాంగ్రెస్ ఎక్స్ ఎంపీపీ రేగా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**తాడ్వాయి ప్రభాతవార్త:**
తాడ్వాయి మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని బంజర ఎల్లాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొట్టం సమ్మయ్య దశ దినకర్మకు మంగపేట మండలంకు చెందిన శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ అధ్యక్షులు బాడిషా నాగ రమేష్ రూ.4వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గంగారం పెద్ద మనిషి, బెల్లం కొండ రోశయ్య, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమల సమ్మయ్య గౌడ్, బంజారా గ్రామ ఆదివాసీ నాయకులు పూణెం లక్ష్మీనారాయణ, తోలెం మంగన్న, ఈసం విజయ్ కుమార్, నాలి సురేష్, పూణెం సంపత్ కుమార్, శంకర్, అల్లం ప్రభాకర్, ఆగబోయిన బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# ప్రజాపాలన దరఖాస్తులపై సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
మండలంలోని చిన్నబోయినపల్లి, రాయబందం, కోయగూడ గ్రామాలలో జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. దరఖాస్తు నింపే విషయంలో ప్రజలకు వచ్చిన సందేహాలను జిల్లా కలెక్టర్ స్వయంగా నివృత్తి చేశారు. దరఖాస్తు ఏవిధంగా పూర్తి చేయాలో స్వయంగా అందరకీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తు నింపే సమయంలో ఎలాంటి సందేహాలు వచ్చిన దగ్గరలో ఉన్న అధికారులను అడిగి తెలుసుకోవాలని, అంతేగాని తప్పులు చేయకూడదని అన్నారు. ప్రభుత్వం అందించే ఆరు పథకాలు ఒకే దరఖాస్తు ద్వారా అందించడం జరుగుతుంది కాబట్టి దరఖాస్తు చేసే వారు వారి వివరాలను స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్స్‌లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక రెవెన్యూ అధికారి సృజన కుమార్, సెక్రెటరీ కృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# స్వరూప కుటుంబానికి బాదం చేయూత



**ములుగు, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బలుగూరి స్వరూప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు బాదం ప్రవీణ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్ మృతురాలి దశదిన కర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బోడ రఘు, ములుగు పట్టణ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు, మండల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం లబ్దిదారుల్లో ఆందోళన

**నడికూడ,ప్రభాతవార్త:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గృహలక్ష్మి పథకంలో కట్టుకున్న లబ్దిదారుల్లో అందోళన మొదలైంది.గృహలక్ష్మి పథకం కింద సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకునే వారికి 3 లక్షల సాయం అందిస్తామని గత ప్రభుత్వంలో చెప్పడంతో గ్రామాల్లో మీసేవాలో ధరకాస్తులు చేసుకున్నారు. అందులో కొంత మంది లబ్దిదారులను ఎంపిక చేయగా వారు ఇల్లు నిర్మాణాలు ప్రారంబించారు.ఈ లబ్దిదారుల ఎంపికలో కూడా అధికారుల ప్రమేయం లేకుండా బీఆర్ఎస్ నాయకులే లిస్టు తయారు చేసినట్లుగా ప్రజల నుండి ఆరోపణలు కూడా వినబడ్డాయి.ఎంపికైన లబ్దిదారులు బిల్లులు వస్తాయని ఆశతో ఇల్లు నిర్మాణలు చేపట్టగా వారికి బిల్లులు రాకపోవడంతో వారిలో ఇపుడు ఆందోళన మొదలైంది. ఇంటి నిర్మాణాలు కూడా పిల్లర్ల వరకు,కొంత మందివి స్లాబులు కూడా పడ్డాయి.బిల్లులు వస్తాయని ఆశతో కొంత మంది అప్పులు తీసుకువచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు మందు కాంగ్రేస్ ఫ్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టింది.గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అధికారులు ,ప్రజాప్రతినిదులు లబ్దిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుంది.ఈ ధరకాస్తులో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు లేని అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కోసం అప్షన్ కూడా ఉంది.గత ప్రభుత్వ గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మాణం చేపట్టిన వారి పరిస్తితి ఎలా అనేది కొందరిలో ఆందోళన మొదలైంది.ప్రభుత్వం నుండి వారికి సాయం అందుతుందా ఇంటి నిర్మాణం కోసం మళ్లీ దరకాస్తు చేయాలా వద్దా అనే అయోమయంలో ఉన్నారు.

# అన్ని ప్రధాన రూట్లలో బస్సుల పునరుద్ధరణ

## మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఉచిత ఆర్టీసి ప్రయాణాన్ని మహి ళలందరు ఉపయోగించుకునే విధంగా మహబూ బాబాద్ డిపో పరిధిలోని అన్ని గ్రామాల ప్రధాన రహదారులకు ఆర్టీసి బస్సు సేవలు పునరుద్ధరించే దిశగా చర్యలు చేపడు తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ వెల్ల డించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొనుగోడు గ్రామంలో శుక్ర వారం మధ్యాహ్నం నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గతంలో వివిధ గ్రామాల ప్రజలు ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించడం వల్ల ఆయా గ్రామాలకు వెళ్లే ఆర్టీసి బస్సులకు ఆదాయం లేక కొన్ని రూట్లకు బస్సులను నిలిపివేసారని, అయితే మహిళలకు ఉచిత ప్రయాణ పథకం కొనసాగిస్తున్నందున ఆయా గ్రామాల మహిళలు కూడా ఆర్టీసి బస్సులో ప్రయాణించే విధంగా అవకాశం కల్పించేందు రద్దు చేసిన బస్సు సర్వీస్‌లను పునరుద్ధరించేందుకు ఆర్‌టిసి జనరల్ మేనేజర్, మానుకోట డిపో మేనేజర్లను కోరడం జరిగిందని, త్వరలో ఈ దిశగా ఆర్టీసి అధికారులు చర్యలు చేపట్టనున్నారని ఎమ్మెల్యే తెలిపారు.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చిన తర్వాత అంతకుముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీలను ఒక్కటొక్కటిగా నెరవేర్చే దిశగా అడుగు లేస్తున్నదని, ముందుగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం రూ.10లక్షలకు పెంపు నిర్ణయాలను సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేసారని అన్నారు. మిగిలిన గ్యారంటీ పథకాల అమలు కొరకు ప్రజాపాలన గ్రామసభల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను కొనసాగించడం జరుగుతున్నదని, కేవలం ఆరు పథకాలకు సంబంధించిన వాటికే కాకుండా ఇతర సమస్యలేమైనా ఉన్నా తెల్ల కాగితాలపై రాసి కౌంటర్లలో అందజేయాలని సూచించారు. ప్రజలు కోరుకున్న ప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజా సంక్షేమం కొరకే కృషి చేస్తుంద న్నారు. నియోజకవర్గంలో సమ స్యల పరిష్కారమే లక్ష్యంగా తాను పని చేస్తానన్నారు. ఇదిలా ఉండగా కొంత మంది నుండి ఎమ్మెల్యే ప్రజా పాలన ధరఖాస్తులను తీసుకొని ధర ఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిం చారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ ముదురు భిక్షపతి, ఎంపిటిసి రజిత, నియో జకవర్గ ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, టీంలీడర్ ఎఓ రాకేష్, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎటిడిఓ సత్యవతి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తొలిసారిగా మండల సందర్శనలో భాగంగా పొనుగోడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే మురళీనాయక్‌కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ఎలమందల శ్రీను, అర్రెం వీరస్వామి, రసూల్ తదితరులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# పేదరికం నిర్మూలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*మరిపెడ,డిసెంబర్29,ప్రభాతవార్త*

అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి పేదరికాన్ని నిర్మూ లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంతో పాటు దక్నాతండాలో రెండవ రోజు నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ధరఖాస్తలను స్వీకరించి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెడుతున్న ఆరు



గ్యారెంటిల పథకాన్ని అభయహస్తం కింద ప్రజలకు ఇవ్వబోతున్నామన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని మిగిలిన నాలుగు పథకాలను వందరోజుల్లో దశలవారిగా అమలు చేస్తామ న్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి సాదిస్తా యన్నారు. అధి కారులు నిష్పక్షపాతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డిప్యూ టి తహ శీల్దారు నారా యణరెడ్డి, కాంగ్రెస్ నాయ కులు ఎండి.తాజుద్దీన్, అంబరీష పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పథకాల కోసం దళారులను అశ్రయించోద్దు : ఎమ్మెల్యే మురళీనాయక్

*నెల్లికుదురు,డిసెంబర్ 29, ప్రభాతవార్త*

ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మహాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని బోటిమీది తండ పరిధిలోని సర్పంచ్ అరుణ అద్యతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ముఖ్య అతిధిగా పాల్గొని అర్జిదారుల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వయంగా స్వీక రించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మెనిపెస్టోలో బాగంగా అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తంతో పాటు 6గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు.డిసెంబర్ 28వ తేది నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలనతో అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రతి గ్రామంలో,వార్డుల్లో నిర్వహించబడుతందన్నారు.మహాలక్ష్మి,గృహజ్యో తి,రైతు భరోసా,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు,అభయ హస్తం లాంటి ప్రభుత్వ సంక్షేమ



పథకాల అమలుకు ఒకటే దరఖాస్తులో అన్ని నింపాల్సి ఉంటుందని, అధి కారులకు మధ్య దళారులకు ఎవరకి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, దరఖాస్తును కూడా ప్రభుత్వమే అంది స్తుందని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులలోనే 2 పథకాలను విజయవంతంగా అమలు చేసుకుంటున్నామని,మిగతా పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా దుర్వినియోగం కాకుండా అధికారులు బాధ్య తాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వ ర్తించాలని కోరారు. పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్ట నుంద న్నారు.ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూసు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సూర్య నారాయణ, తహశీల్దార్ రాజు, విద్యుత్ ఏడిఈ పాపిరెడ్డి, డిఈఓ రామారావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటీసి, జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి, పెరు మాండ్ల బాలాజీ నాయక్, పెరు మాండ్ల గుట్టయ్య గౌడ్, గోగుల మల్లయ్య, నలమాస బిక్షపతి, పట్నంశెట్టి నాగరాజు, కొప్పు శ్రీను, జిలుకర యాలాద్రీ, కాంగ్రేస్ పార్టీ బోటిమీది తండ గ్రామశాఖ అధ్యక్షులు వీరన్న నాయక్, గోగుల అశోక్‌లతో పాటు పలువురు వివిద శాఖల అధి కారులు ఏఈఓ ముజా హిద్,పంచాయతీ కార్యదర్శి ఉమేష్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పేరిట దండుకుంటున్న జిరాక్స్ సెంటర్

### -ఒక కాపీకి రూ.5 ఆట

*పరకాల, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



ప్రజాపాలన పేర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పథకం, జిరాక్స్ సెంటర్ల పాలిట ధనాన్ని కురిపిస్తున్నాయి. ఒక్కొక్కరికి రెండు వైపులా జిరాక్స్ తీయడానికి రూ.5 వసూలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే మీ సేవా కేంద్రాల్లో ఒక్కొక్క దరఖాస్తు రూ.100 తీసుకుంటున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. ఒక్క పైసా ఖర్చు చేయకుండా ఆరు గ్యారంటీలను పొందవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో ఆధార్‌కార్డు, రేషన్ కార్డు సమర్పించాలని పేర్కొన్నారు. దాంతో లబ్ధిదారులైన తెల్లరేషన్ కార్డు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవడానికి పూనుకున్నారు. ఈ నెల 28 నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ జనవరి 6 వరకు కొనసాగుతుంది. అయినా తదుపరి కూడా విధానాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. దీంతో జనం పనులు వదిలేసుకొని దరఖాస్తుల కోసం ప్రాధాన్యత ఇస్తున్నారు. వరికోత, మిర్చి పంట ఏరడం, పత్తి ఏరడం పనులు వదులుకొని దరఖాస్తులు చేసుకోవడానికి పూనుకుంటున్నారు. కేసిఆర్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం పునాదులు తవ్వి ఇబ్బందులు పడ్డామని విమర్శిస్తున్నారు. కాగా హౌసింగ్ శాఖను పునరుద్ధరించి ఇందిరమ్మ ఇండ్ల పేరిట మహాలక్ష్మి పథకాన్ని అందిస్తున్న క్రమంలో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఆరు గ్యారంటీలలో మహాలక్ష్మి పథకం కింద రూ.2500 రూ.500లకే గ్యాస్ కనెక్షన్, చేయూత, పెన్షన్‌పట్ల లబ్ధిదారులు దృష్టి సారిస్తున్నారు. అలాగే 200 యూనిట్ల ఉచిత కరెంటు కోసం కూడా తలపడుతున్నారు.

# మాజీ మంత్రిని ఓదార్చిన ఎమ్మెల్యే హరీష్‌రావు

*కురవి,డిసెంబర్29,ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతండాలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సొదరుడు గుగులోతు కిషన్‌నాయక్ గుండెపోటుతో మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే హరీష్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తెలంగాణ శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్‌ముదిరాజ్, ఎంపి మాలోతు కవిత, జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ మంత్రి సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్, యాదగిరిరెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, హరిప్రియా, గండ్ర వెంకటరమణరెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు జాన్సన్‌రాథోడ్, పెద్ది స్వప్న, బన్నాల గీతప్రవీణ్, బండి వెంకట్‌రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రునాయక్, వాల్యానాయక్, సత్యాలు, బోడ శ్రీను, మన్యు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేయూకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి రాక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

కేయూలో జరుగుతున్న ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు సమా వేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ డి.అనసూయ సీతక్క, ఎమ్మె ల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్.నాగరాజు హాజరవుతారని సదస్సు నిర్వా హకులు తెలిపారు.



# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

*ప్రభాతవార్త-సుబేదారి:*



పాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 7వ డివిజన్ పబ్లిక్ గార్డెన్ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ పథకాలు చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమాలు అమలు చేస్తున్నా మని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది ఖచ్చితంగా చేస్తది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 6 గ్యారంటీ స్కీంలపై తొలి సంతకం చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులకే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించింది. రెండవది రాజీవ్ ఆరోగ్య శ్రీ 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందని మిగతావి 100 రోజుల్లో పూర్తి చేస్తామని, కావున ప్రజలు ఈ సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్. శ్రీకాంత్, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, సోమ నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల గందరగోళం

**కేంద్రాల్లో బ్లాక్ అండ్ వైట్ చెల్లవంటూ సిబ్బంది వదంతులు**


**ఉన్నతాధికారులు చెప్పినా పట్టించుకోని సిబ్బంది**

**అయోమయంలో ప్రజలు**

**వదంతులతో ప్రజలు ఇబ్బందులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం ప్రజా పాలన మొదలైనప్పటికి నుంచి ప్రజల మధ్య అనేక సందేహాలు నెలకొన్నాయి. గత ప్రభుత్వంలాగానే కుటుంబ సర్వేలు చేపట్టడంతో పాటు కొత్త రేషన్ కార్డుల నుంచి గృహలక్ష్మి, దళితబంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు వంటి మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రజలను ఊరిస్తూ మభ్య పెడుతూ ఏండ్లు గడిచిన దరఖాస్తుల స్వీకరణే తప్ప అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మనకందరికీ తెలిసిందే. అదేబాటలో మళ్లీ కాంగ్రెస్ సర్కారు కూడా ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీలను అర్హులైన వారికి తప్పక ఇస్తామంటూ దరఖాస్తుల పేరుతో కాలయాపనతో ముందుకెళ్లారా అని ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ప్రారంభించిన ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తు ఫామ్‌ల విషయంలో అపోహలను నివృత్తి చేస్తూ ఉన్నతాధికారులు అనేక ప్రకటనలు చేసినప్పటికి కొన్ని కేంద్రాల్లో సిబ్బంది మాత్రం బ్లాక్ అండ్ వైట్ దరఖాస్తులు చెల్లవంటూ కొంతమంది సిబ్బంది వదంతులు పుట్టిస్తున్నారు. అలాగే దరఖాస్తుకు తెల్ల రేషన్ కార్డు తప్పని సరి అని, జిరాక్స్ కాపీ జతచేయని వారి దరఖాస్తులు చెల్లవని ప్రజా పాలనలో స్వీకరించబోమని ప్రజలను గందర గోళంలో నెట్టేస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో సరిపడా దరఖాస్తు ఫామ్‌లు అందక వడిగాపులు కాయలేక ఎంతోమంది ఇలాంటి వదంతులు నమ్మి కలర్ జిరాక్స్ దరఖాస్తుల కోసం అలాగే తెల్ల రేషన్ కార్డు ఫామ్‌ల కోసం ఆన్‌లైన్ సెంటర్ల చుట్టూ తిరుగు తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి ప్రజా పాలనలో ప్రజల నుంచి స్వీకరించే దరఖా స్తులపై సిబ్బందికి సరైన అవగా హనను కల్పించి ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా చర్యలు తీసుకో వాలని ప్రజలకు కోరుకుంటున్నారు.



# బల్దియా వ్యాప్తంగా ఏ ప్రాంతం నుండైనా దరఖాస్తులు సమర్పించవచ్చు

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**సరిపడా దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయి**

**ఆందోళన చెందవద్దు**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ల నుంచి ఏ ప్రాంతం నుండైనా దరఖాస్తులు సమర్పించ వచ్చునని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లలో ఏర్పాటు చేసిన దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందవద్దని, వచ్చే నెల 6 వరకు కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ దరఖాస్తు ద్వారా కూడా సూచించిన పూర్తి సమాచారం అందించి సమర్పించ వచ్చునని తెలిపారు. దరఖాస్తుదారులు ఏమైనా అనుమానాలు ఉంటే దరఖాస్తులు స్వీకరణ కౌంటర్ల వద్ద అధికారులు, సిబ్బంది నివృతినత చేయడంతో పాటు దరఖాస్తు పూరించడంలో సహకరిస్తారని వారి సేవలు వినియో గించుకోవాలని, దరఖాస్తులో చాలా అంశాలు టిక్‌మార్కు ద్వారా సూచిస్తే సరిపోతుందని, దరఖాస్తులో పేర్కొన్న కొన్ని అంశాలకు మాత్రమే వాస్తవ సమాచారం అందజేస్తే సరిపోతుందని, ఎలాంటి వదంతులు నమ్మకుండా, స్వేచ్ఛగా, నిర్భయంగా దరఖాస్తుదారులు కౌంటర్లలో వారి దరఖాస్తులను సమర్పించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

## ప్రజాపాలనలో 38062వేల ధరఖాస్తులను స్వీకరించాం..

*మహబూబాబాద్, డిసెంబర్29, ప్రభాతవార్త*



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్యారెంటీల పథకాలకు అర్హులైన వారి నుండి నేటి వరకు 38062దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 461గ్రామ పంచాయ తీలకు గాను 28,29 తేదీలలో 156గ్రామ పంచాయతీల నుండి, 4మున్సిపాలిటీల నుండి 82 వార్డులలో 36వార్డు సభలు నిర్వహించా మన్నారు. మొత్తంగా 192సభలు నిర్వహించామన్నారు. మొత్తంగా 51,565 కుటుంబాలకు గాను 38062 దరఖాస్తులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**-అడిషనల్ కలెక్టర్ సుహాసిని**

*తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసు కోవడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా చూడాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుహాసిని అన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలో నిర్వ హిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ దరఖాస్తు దారులకు అధికారికంగా దరఖాస్తు ఫారాలను అందించాలని, జిరాక్స్‌లను అనుమతించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్బా అలం, టీంసభ్యులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*ఐనవోలు, డిసెంబర్28, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్తూరి సునీల్, రహీమ్, యాకర సాంబయ్య, రావుల రవికుమార్, మాజీ ఎంపీటీసీ బొల్లపల్లి మధుగౌడ్, అరూరి అశోక్, జిల్లా నాయకులు మార్నేని వెంకటేశ్వర్‌రావు, బుచ్చిరెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**గర్మిళ్లపల్లిలో...**

గర్మిళ్లపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాలబోయిన రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు కార్య క్రమంలో ఎంపీటీసీ బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**2 లక్షల పార్టీ ఇన్సూరెన్సుచెక్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*



వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 12వ డివి జన్‌కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మంచోజు శివ ప్రమాదవ శాత్తు మరణించగా వారి కుటుంబానికి అండగా రెండు లక్షల రూపాయల గులాబీ పార్టీ ఇన్సు రెన్సు చెక్‌ను శివనగర్‌లోని వారి నివా సంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని శివ కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా తోడుగా ఉంటుందని కేసిఆర్, కేటిఆర్ నాయకత్వాన ప్రతి కార్యకర్తను ఆదుకుంటామని అన్నారు. గులాబీ జెండా మోసే ఏ కార్యకర్తను పార్టీ వదులుకోదన్నారు. అలాంటి నిఖార్సుగా పని చేసే కార్యకర్తలు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోతే రెండు లక్షల రూపాయలు అందించి ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కావలి కవిత రాజు యాదవ్, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో బిఆర్ఎస్ కార్పొరేటర్‌కు నిరసన సెగ

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

గ్రేటర్ వరంగల్ మహా నగరంలో డివిజన్ల వారీగా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట 12వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ కావటి కవితకు స్థానిక కాంగ్రెస్ నాయకుల నుంచి చుక్కెదురైంది. ఇన్ని సంవత్సరాలుగా డివిజన్ సమస్యలే కాక తమ సమస్యలను పట్టించుకోలేదని, ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ పెత్తనం ఏంటని కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించి నిలదీయగా తాను ఇక్కడ స్థానిక కార్పొరేటర్‌ను అంటూ ఆమె అనగానే అందుకు కాంగ్రెస్ నాయకులు ఇపుడు మీ ప్రభుత్వం లేదంటూ ప్రజల ప్రభుత్వం ఉందంటూ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ల పరిస్థితి ఇలాగే ఉందని కాంగ్రెస్ నాయకులు, ప్రజలు గుసగుస లాడుకుంటున్నారు.

జనగామ వార్త

# పార్టీలకు అతీతంగా పనిచేద్దాం

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

పార్టీలకు అతీతంగా కలిసి పనిచేద్దామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కౌన్సిల్ బృందానికి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి తొలిసారిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా ముందుగా ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కౌన్సిల్‌లోని సభ్యులు, కౌన్సిలర్లు పలు సూచనలు చేయడంతో వాటిని కార్యాచరణ చేపట్టి మున్సిపల్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం అందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతినెలా జరిగే కౌన్సిల్ సమావేశానికి తప్పనిసరిగా అధికారులు హాజరుకావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు చేశారు. అనంతరం తొలిసారి కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లాకు కౌన్సిలర్ బృందం అధికార బృందం శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్, ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, కర్రె శ్రీను, మహ్మద్ సమద్, బండపద్మ, జక్కుల అనిత, మల్లేశ్, దయాకర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కేంద్రాలను పర్యటించిన కొమ్మూరి

*జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జనగామ పట్టణంలోని 13, 8వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అభయహస్తం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు అర్హులైన పేదప్రజలందరికి అభయహస్తం పథకం అందేవిధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వంగాల మల్లారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, మేడ శ్రీనివాస్, ఉడుత రవి, చెంచారపు బుచ్చిరెడ్డి, ధర్మగోవర్ధన్‌రెడ్డి, బొట్ల నర్సింగరావు, మిద్దెపాక స్టాలిన్, పరశురాములు, శ్యామ్, మహేందర్, అశోక్, శ్రీధర్, యాదగిరి, అనిల్, చరణ్, దిలీప్, రఘు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

*రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మహిళా శిశుసంక్షేమ శాఖ కమిషనర్, ప్రజాపాలన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వాకాటి కరుణ అన్నారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వాకాటి కరుణ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ పర్మార్ పింకేశ్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని దరఖాస్తులు సంబంధిత కేంద్రాలలో సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల సమర్పణ, ఏదైనా సందేహాలు, సలహాలు సమస్యలపరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే కంట్రోల్‌రూమ్ లోని 8716293880 నంబర్‌కు ఫోన్‌చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీ సీతారాం, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఏవో వినోద్‌కుమార్, ఎంపీడీవో హాషీం, తహసీల్దార్ యుగంధర్ పాల్గొన్నారు.



## ఫాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



జనగామ పట్టణంలో డీసీసీ కార్యాలయంలో శుక్రవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గంలోని మండలాల ఫాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15సంవత్సరాలనుంచి ప్రతీ క్రిస్మస్ సందర్భంగా తన సొంత ఖర్చులతో వారికి దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి స్వలాభం లేకుండా వారికి ప్రతీ సంవత్సరం ఈ రకంగా సేవచేసే భాగ్యం కలిగినందుకు సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరాజు, వంగాల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, ఫాస్టర్లు యాన్, నల్లజాన్, ఫాదర్ ప్రభాకర్, ఎ.సామ్యూల్, కరుణాకర్, కె.మోజెస్ కుమార్, కె.సంజీవ్‌కుమార్, జి.నర్సింగ్, బక్క శ్రీనివాస్, మేకల యేసుపాదం, దామెర జేమ్స్, మంతపురి రాజు, బక్కప్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగామ పట్టణంలో సీఎల్ఆర్ డెంటల్ ఆస్పత్రి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు.

## ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

*పాలకుర్తి, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకుని శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విధానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీ లలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.9.33లక్షలు

*చిల్పూర్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రోజు జరిగిన హుండీ లెక్కింపులో నాలుగు నెలల పదిహేను రోజులకు గాను హుండీ ఆదాయం 9లక్షల 33వేల 53రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జిల్లా హుండీ పర్యవేక్షణ అధికారిణి బి.సుమతి, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సేవాసమితి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ

*తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని జగ్గయ్యపేట సమీపంలో ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మత్స్య సహకార సంఘం చైర్మన్ చిలువేరు ఉప్పలయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సహకార సంఘం కులస్తులు సొంత నిధులతోపెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టామని, సాధ్యమైనంత తొందరగా గుడి నిర్మాణం పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కులపెద్ద దండెబోయిన రాములు, అర్చకులు చెప్పల సతీష్‌శర్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పండుగ కనకయ్య, వీరస్వామి, గట్టుమల్లు, రాజు, రాజయ్య, నరసింహులు, శేఖర్, మధు, శ్రీకాంత్, సాంబరాజు, రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

*తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధిత ఎంపీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సంపత్, యూత్ అధ్యక్షుడు ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు ముడావత్ సంపత్‌నాయక్, బృంగి శివకుమార్, ఎర్ర సిద్దులు, ప్రకాశం, పలుచని రమేష్, ఉషాకిరణ్, మణికంఠ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు విశేష స్పందన

*దేవరుప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, చిన్నమడూరు, బంజార గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ తలపెట్టిన ప్రజాపాలనకు విశేష స్పందన వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు గెలిచిన వెంటనే రెండు గ్యారంటీలను నెరవేర్చడంతోపాటు మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తుందని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు మంచి విశేష స్పందన వస్తుందని, స్థానిక ప్రజాప్రతినిదులు, అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ బస్వ సావిత్రి, ఎంపీటీసీ జాకీర్, ఉపసర్పంచ్ కృష్ణ, ఎంపీడీవో ఉమమహేశ్వర, తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్న ఎమ్మెల్యే

**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నానని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నవ చండీ హోమం, సహస్ర కలిశాభిషేకం శుక్రవారం ద్వితీయ పుష్కర కుంభాభిషేకం కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రథమ కలశాన్ని తీసుకొని దేవాలయ అర్చకులతో పాటు, తుని శ్రీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంత సరస్వతి స్వామి వారు మరియు బ్రహ్మశ్రీ



వెంకటేశ్వర శర్మతో పాటు అర్చకుల మంత్రోచ్చారణ నడుమ అయ్యప్ప స్వామి దేవాయలంపై కలశంతో అభిషేకం నిర్వహించారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ మరియు కమిటీ సభ్యులు మంగళవాయిద్యాలతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి స్వాగతం పలికి అనంతరం నూతన వస్త్రాలు బహుకరించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ సేవలు అందించే విధంగా ఆ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు మాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

**– ఆధార్ నమోదు సెంటర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**– అధికారులు స్పందించి మండల కేంద్రంలో వెంటనే ఏర్పాటు చేయాలి**

**నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ఏదైనా అవసరం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా జతచేసి దరఖస్తు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికి కొంత మంది ఆధార్‌కార్డు నమోదు చేసుకోకపోవడంతో వారికి ప్రభుత్వ పథకాలతో పాటు బ్యాంక్ ఖాతా కోసం దరఖాస్తు చేసుకోవాలంటే పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు నల్లబెల్లి మండల కేంద్రంలో ఆధార్ నమోదు సెంటర్ ఏర్పాటు చేస్తే అందులో ఆధార్ కార్డు లేని బాధితులు నమోదు చేసుకుంటామని



పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని ఇటీవల ఉన్న ఆధార్ నమోదు సెంటర్ తొలగించడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బంద లను ఎదరొ ్కంటున్నామని వాపోతున్నారు. ప్రస్తుతం అన్ని దరఖాస్తులకు ముఖ్యంగా మారిన ఆధార్ కార్డు కొంత మందికి ఈ కార్డు లేకపోవడం ఇబ్బందికరంగా మారిం దని దీని కోసం జిల్లా కేంద్రంతో పాటు నర్సంపేట పట్టణానికి వెళ్లి రోజుల కొలది సమయం వెచ్చించి ఆధార్ నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బాధితులు పేర్కొన్నారు. గతంలో ఉన్న ఆధార్ నమోదు సెంటర్ తొలగించడంపై ఆంతర్యం ఏమిటని అధికారులను మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెంతిన పెంతల అన్వేష్, లెంకాలపల్లి గ్రామానికి చెందిన యాదన్ల నాగరాజుతో పాటు పలువురు గత నాలుగు రోజుల నుండి ఈ సమస్యపై పలుమార్లు తిరుగుతున్నప్పటికీ వారి సమస్య పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్‌లో తప్పిదాలను సరిచేసేందుకు మరోపక్క కొత్త ఆధార్ కార్డు నమోదు చేసేందుకు మండల కేంద్రంలో ఆధార్ నమోదు సెంటర్ లేక చాలా ఇబ్బందికరంగా మారిందని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి మండల కేంద్రంలోని ఆధార్ నమోదు సెంటర్‌ను వెంటనే పునర్ ప్రారంభించి మండల ప్రజల ఇబ్బందులను నివారించాలని, బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు తడుక అశోక్‌గౌడ్‌తో పాటు మండల ప్రజలు కోరారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు

**–కౌన్సిలర్ పెండెం రామానంద్**

**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజే 6 గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని 19వ వార్డు కౌన్సిలర్ పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణం 19వ వార్డులో అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కౌన్సిలర్ పెండెం లక్ష్మిరామానంద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో 100 రోజుల్లో పూర్తిస్థాయిలో నియోజకవర్గంతో పాటు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డులల్లో పథ



కాలు అమలు చేస్తామని పథకాలు అమలు పరచడంలో అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించి అట్టడుగు వర్గ నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి స్రవంతి, ఆర్పీ రేణుక, కీసరి వెంకటేశ్వర్లు, కాట రాహుల్, కాట అఖిల్, బోయిన మహేష్, రంజిత్, అందె రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు



**నల్లబెల్లి , డిసెంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్రజాపాలన రెండో రోజు సందర్భంగా శుక్రవారం గోవిందాపూర్ ఆసరవెల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాలనలో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో నిరుపేదలకు సంబందించి స్థానికంగా లేకపోయినా వారికి సంబందించిన బందువులు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి జిల్లా మునేందర్, రవీందర్‌రావు, రాజు, ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేయాలి

**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అన్నారు. మండలంలోని గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి పరిచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త



## కబడ్డీ ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఖానాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గల జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఆటల్లో రాణించినట్లయితే మానసిక ఉల్లాసంతో పాటు విద్యలోనూ ఉన్నత శిఖరాలు సాధిస్తారని అన్నారు. విద్యార్థులందరికి కరచరణం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దబ్బీర్‌పేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా పథకాలను ప్రజటకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ద్వారా ఇంటి వద్దకే సేవలు

**–అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం**



**నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని చిన్న గురిజాల గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహిస్తుందని ఈ గ్రామ సభలలో 6 గ్యారంటీకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే 2 గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని అన్నారు. వాటిలో ఇప్పటికే అమలులో ఉన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య భీమా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రజల వద్దకు పాలన అనే గొప్ప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు, ఉద్యోగులు దరఖాస్తు ఫారాలు నింపేందుకు ప్రజలకు పూర్తిగా సహకరించి వారికి తెలియని అంశాలను అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన సింగనబోయిన పద్మయాకయ్య దంపతుల కుమారుడు రాజుయాదవ్ అనూషల వివాహానికి శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, తోకల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మట్ట రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# గెలిచిన వారికంటే ఓడిపోయిన వారికే బాధ్యత ఎక్కువ

## రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాం

భూపాలపల్లి, డిసెంబర్29, (ప్రభాతవార్త)

సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్, టిఎస్‌యూఎస్ సంఘాలకు వచ్చిన ఓట్లు మమ్మల్ని కృంగతీయవని, మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్మికుల కోసం పనిచేస్తామని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికులకు వరాల జల్లు కురిపించిన గెలిచిన సంఘాలు అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చటం కోసం పనిచేయాలని సూచించారు. కార్మిక వ్యతిరేక విధానాలతో వారి నడవడిక ఉంటే కార్మిక క్షేత్రంలో ఎండగడతామని అన్నారు. గత మూడు మాసాలుగా మెడికల్ బోర్డుకు పిలవనందున పెండింగ్‌లో ఉందని, ఎన్నికల మెనిఫెస్టో ప్రకారం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఎటువంటి దోపిడి లేకుండా మెడికల్ బోర్డు పునరుద్ధరణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, శ్రీధర్, సాజిద్, మధుకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్29, (ప్రభాతవార్త)




సింగరేణి ఎన్నికల్లో విజయం సాధించిన సంఘాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి ఎన్నికల సందర్భంగా ఏఐటియుసి, ఐఎన్‌టియుసి సంఘాలు కార్మికులకు అనేకమైన వాగ్దానాలు చేయటం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు సీనియారిటీ ప్రకారం క్వార్టర్స్ కేటాయించాలని, ఆదాయపు పన్ను నుండి మినహాయింపు కల్పించాలని, నూతన గనుల చేపట్టడం కోసం యాజమాన్యంను ఒప్పించాలని, మెరుగైన విద్య, వైద్య సదుపాయం అందించుటకు కృషి చేయాలని కోరారు.

## హామీలను అమలు చేస్తాం

భూపాలపల్లి, డిసెంబర్29, (ప్రభాతవార్త)



సింగరేణి ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ వెల్లడించారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద గుర్తింపు సంఘంగా ఎన్నికైన సందర్భంగా బాణసంచా పేల్చారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయటం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి అమలుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆసీఫ్‌పాషా, జి తిరుపతి, బోగ రమేష్, నారాయణమూర్తి, ప్రకాష్, కుమారస్వామి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల మరమ్మత్తుకు నిధులు మంజూరు చేయాలి

భూపాలపల్లి, డిసెంబర్29, (ప్రభాతవార్త)

భారీ వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవటం కోసం చెరువుల మరమ్మత్తు కోసం నిధులు కేటాయించాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు కోరారు. శుక్రవారం మేడిగడ్డ పరిశీలనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎంఎల్ఏ తరపున డీసీసీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్ వినతి పత్రం అందజేశారు. ఈ ఏడాది జూలై మాసంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నియోజక వర్గంలోని 162 చెరువులు తెగిపోవటం జరిగిందని, దీంతో ఆయకట్టులో సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందటం లేదన్నారు. వాటి మరమ్మతు కోసం నిధులను కేటాయించాలని కోరారు.



## ప్రజాపాలనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

బచ్చన్నపేట, డిసెంబరు 29 (ప్రభాతవార్త) :



ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ సుహాసిని అన్నారు. శుక్రవారం మండలంలోని బండనాగారం, పోచన్నపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దరఖాస్తు దారులకు అధికారికంగా మనమే దరఖాస్తు ఫారాలను అందించాలని, జిరాక్స్ ఫారాలను అనుమతించబోమని తెలిపారు. ఆ ఫారాలు నింపే సమయంలో వారికి ఎలాంటి సందేహాలు వచ్చినా వాటిని మన అధికారులే తీర్చాలన్నారు. దరఖాస్తులను తీసుకోవడానికి చివరి గడువు ఏదీ లేదని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. అందరికి నీడ, తాగునీరు లాంటి వసతులు కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల జనాభా ఆదరంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని అన్నిశాఖల అధికారులు అందరు అందుబాటులో ఉండాలని, అందరికి సరిపడా దరఖాస్తు ఫారాలను ఒకరోజు ముందుగానే అందించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్లు ఇస్మాయిల్, కృష్ణ, ఎంపీడీవో రఘురామకృష్ణ, తహసీల్దార్ విశాలాక్షి, నయాబ్ తహసీల్దార్ జానీమ్, సర్పంచ్‌లు శివరాత్రి కవిత, నూకల నవ్య, గట్టు మంజుల, ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, జుల క్రిష్ణ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి

### - రెండో వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య

పరకాల, డిసెంబర్ 29, (ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ ఒంటేరు సారయ్య సూచించారు. శుక్రవారం వార్డు పరిధిలోని కాలనీలో సైడు కాలువల పూడికతీత, పిచ్చి మొక్కలను సిబ్బంది చేత తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఇంటి చుట్టు శుభ్రంగా ఉంటేనే మనం మంచి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ఇంట్లో నీటి నిల్వలు ఉంచకుండా చూడాలని అన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాల కోసం ప్రతి కుటుంబం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైడు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొదలైన ప్రజాపాలన

నడికూడ,(ప్రభాతవార్త):

నడికూడ మండలంలోని గ్రామాల్లో ప్రజాపాలన మొదలైంది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.గ్రామాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.నడికూడ మండలంలో గురువారం తహశీల్దార్ నాగరాజు,ఎంపిడివో రాజేంద్రప్రసాద్‌లు మండలంలోని నర్సక్కపల్లి,కౌకొండ,నార్లాపూర్, సర్వాపూర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరణ ప్రారంభించారు. నర్సక్కపల్లి గ్రామం నుండి 55 ధరఖాస్తులు,నార్లాపూర్ గ్రామం నుండి 123 దరఖాస్తులు,కౌకొండ గ్రామం నుండి 132,సర్వాపూర్ గ్రామం నుండి 18 నాలుగు గ్రామాల నుండి మొత్తం 328 ధరఖాస్తులు గురువారం వచ్చినట్లుగా అధికారులు తెలిపారు. గ్రామాలలో జనవరి 6వ తేదీ వరకు లబ్దిదారులు ధరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామాలలో మండలంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అబ్దిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిదంగా రామకిష్టాపూర్,ధర్మారం,చౌటుపర్తి,ముస్త్యాలపల్లి గ్రామాలలో శుక్రవారం నుండి,రాయపర్తి,నడికూడ గ్రామాలలో శనివారం నుండి, చర్లపల్లి,వరికోల్ గ్రామాలలో మంగళవారం నుండి, కంటాత్మకూర్, పులిగిల్ల గ్రామాలలో బుధవారం నుండి జనవరి 6వ తేదీ వరకు ధరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు ,మండల ప్రజాప్రతినిదులు,అధికారులు,కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభివృద్ధే బిజెపి లక్ష్యం

### కేంద్ర సహకార శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి బీఎల్.వర్మ

ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:

మన సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశమని ఇందుకోసం అడ్డుగు వర్గాల అభివృద్ధే బిజెపి లక్ష్యమని కేంద్ర సహకార శాఖ, ఈశాన్య రాష్ట్ర అభివృద్ధి శాఖ సహాయ మంత్రి బి.ఎల్.వర్మ అన్నారు. హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్‌కు చెందిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమాచార మెటీరియల్‌ను ఆవిష్కరించారు. అనంతరం వివిధ శాఖలు బ్యాంకుల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను సందర్శించారు. ఉజ్వల లబ్ధిదారులకు గ్యాస్ కేటాయింపు పత్రాలను సభ వేదికపై వారికి అందించారు. హనుమకొండ డీఎంహెచ్‌వో సాంబశివరావు, జీడబ్ల్యూఎంసి సెక్రటరి విజయలక్ష్మి, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ మంత్రి డాక్టర్ విజయరామారావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, బిజెపి నాయకులు రావుల కిషోర్, దేశిని సదానందంగౌడ్, తాళ్లపెల్లి కుమారస్వామి, కందగట్ల సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, తోపుచర్ల మధుసూధన్‌రావు, హనుమకొండ జిల్లా ఎల్‌డీఎం శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఎల్‌డీఎం రాజు, సెంట్రల్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పంకజ్‌కుమార్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్‌సూరినేనిఐఐఎస్, ఓఎంసి ఇంచార్జి వెంకటేష్, పోస్టల్ అధికారులు వివిధ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన:ఆర్డీవో



**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్29,ప్రభాతవార్త**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని మహబూబాబాద్ రెవెన్యూ ఇవిజనల్ అధికారి అలివేలు తెలిపారు. శుక్రవారం మండలంలోని బొడగుట్టతండా, మొట్లతండా, చిన్నకృష్టాపురం, ఇంద్రనగర్, రేగడితండా, సాదుతండా తదితర గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసమే ప్రజా పాలన గ్రామాలలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెల 28నుండి జనవరి 6వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచ్ మంగమ్మ, ఎంపిటిసి శ్రీపాల్‌రెడ్డి, ఈవోపిఆర్‌డి హరిప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదాదేవికి కుంకుమ పూజలు



**గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గోదాదేవికి మహిళలు, భక్తులు లక్ష్మీకుంకుమ పూజలు కన్నుల పండువగా జరిపించారు. ధనుర్మాసోత్సవాలలో భాగ ంగా ప్రతియేటా ఆనవాయితీ లాగే 2వ, శుక్రవారం శ్రీగోదాదేవి అమ్మవారులకు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. వంశపారంపర్య ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా అమ్మవారికి మంత్రోత్సరణాల నడుమ పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు చేయడం జరిగింది. అమ్మవారలకు పట్టువస్త్రాలు సమిర్పించగా, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు షిర్డీ నుండి తెప్పించిన పూలమాలతో వైభవంగా శ్రీగోదాదేవి అమ్మవారిని అలంకరించి పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్సరణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీ అష్టోత్తర, గోదాఅష్టోత్తర,లతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతులు అందించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మహిళా భక్తులు వేమిశెట్టి కవిత, పబ్బిశెటి తరంగణి, పుల్లఖండం కవిత, పుల్లఖండం కుమారి, పుల్లఖండం ఉమా, అత్తులూరి రమా, తదితరులు పాల్గొన్నాం

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, డిసెంబర్29 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ అన్నారు. మండల పరిధి మర్రిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమే ముఖ్యఅతిథిగా పాల్గొని సర్పంచ్ భూక్య బుజ్జి, డిపిఓ, ఎంపిడిఓ రవీందర్, ఎస్సై జీనత్‌కుమార్, లతో కలిసి అర్హులకు ప్రజాపాలన అభయహస్తం, ఆరుగ్యారంటీ సంక్షేమ పథకాల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేయనున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి ఈరోజు ప్రజలకు అందుబాటులోకి తేనున్నారని, జనవరి6 వరకు అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు ధరఖాస్తులుచేసుకోవాలని సూచించారు. ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి లబ్దిదారులకు వివరించాలని



అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు ఎంపిఓ రజిని, ప్రత్యేక అధికారి, మాజీ ఎంపిపి అర్జున, కార్యదర్శి కిషోర్, హరిలాల్, వార్డు సభ్యులు, ఏఎన్‌ఎంలు సునిత, ఆరోగ్యసిబ్బంది, ధరఖాస్తు కౌంటర్ అధికారులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## హెల్మెట్‌తోనే ప్రాణాలు సురక్షితం



**మరిపెడ,డిసెంబర్29,ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించినట్లైతే ప్రమాధాలు జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని మరిపెడ మూడవ ఎస్సై ఎండి.మౌలానా అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో 2,3,4 చక్రాల వాహనదారులకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సంబందిత అన్ని పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపొద్దని ఎమైనా ప్రమాధాలు సంబవిస్తే అట్టి యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించోద్దని, పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను రాయితీలపై తక్షనమే చెల్లించాలన్నారు. మద్యం సేవించి, ఫొన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చరవాణిలతో ప్రజలకు ప్రయోజనాలతో సమానంగా నష్టాలు కూడా ఉన్నాయన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి



**మరిపెడ,డిసెంబర్29,ప్రభాతవార్త**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు దేశగాని కృష్ణ, అమృనాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారులను గుర్తించి ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ కేసులు, ఇంటలిజెన్స్, ఆనాటి దినపత్రికల్లో వచ్చిన వార్త కథనాలు ఆధారం చేసుకొని ప్రస్తుత ప్రభుత్వం మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని అదేవిధంగా సంక్షేమ పథకాలు అందజేసి ఆర్థికంగా నష్టపోయిన మాకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ చొరవ తీసుకొని ఈ ప్రాంత ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అలువాల శ్రీను, రత్నాకర్‌రెడ్డి, ఎండి అప్సర్, బొడపట్ల వెంకన్న, గంధసిరి వేణు, చిత్తారి సోమన్న, సమ్మయ్య, సురేష్, అప్పయ్య, శ్రీను, మహేష్, సతీష్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల సెలవు

**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్29,ప్రభాతవార్త**

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల ప్రభుత్వ సెలవులు ఉన్నందున మార్కెట్ బంద్ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. శని, ఆదివారాలు వారంతపు సెలవులు ఉన్నాయని, 1వ తేదీ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ఉన్నందున మూడు రోజులు బంద్ ఉంటుందని తిరిగి జనవరి 2వ తేదీన రైతులు తమ సరుకులను మార్కెట్‌కు తీసుకరావాలని సూచించారు.

## ప్రజాపాలన ధరఖాస్తులో తప్పులు నింపరాదు



**సీరోలు,డిసెంబర్29,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు ధరఖాస్తు ఫారంలో తప్పులు లేకుండా ధరఖాస్తును పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాలన కార్యక్రమంలో పాల్గొని ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరఖాస్తును త్వరగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో తప్పులు రాయోద్దన్నారు. ధరఖాస్తులను నింపేందుకు కూడా ప్రభుత్వం సిబ్బందిని నియమించిందని తెలిపారు. పూర్తి చేసిన ధరఖాస్తుకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను జతచేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ధరఖాస్తులు అదనంగా కావాల్సిన వారు అధికారులను సంప్రదించాలని కాని జీరాక్సులు తీయరాదని ఫారం పూర్తి చేసేందుకు డబ్బులు వసూలు చేస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా నోడల్ అదికారి అనిల్‌కుమార్, తహశీల్దారు నరేష్, వైద్యాధికారులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి

### -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్



**మరిపెడ,డిసెంబర్29,ప్రభాతవార్త**

తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్తంగా 2024జనవరి 5,6,7వ తేదీలలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కవి, ఉపాధ్యాయుడు మహమ్మద్ జహీరుద్దీన్, కవి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలోని గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో ఈ మహాసభలు జరుగడం సంతోషకరం అన్నారు. తెలుగభాష వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. సుమారు 70దేశాల నుండి ప్రతినిధులు, సాహితిప్రియులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహీరుద్దీన్, రవీందర్, ప్రవీణ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ అక్షితల శోభాయాత్రను జయప్రదం చేయండి

తొర్రూరు,డిసెంబర్ 29,(ప్రభాతవార్త)

పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న శోభాయాత్రను జయప్రదం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు చలువాది సత్యనారాయణ,శివకుమార్ నాళ్ళ కృష్ణమూర్తి, కుమారస్వామి,ఇమ్మడి రాంబాబులు కోరారు. ఆలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత జనవరి 22న అయోధ్యలో రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి సీతారామచంద్రుల వద్ద పూజించబడిన అక్షింతలు కలశాలు,ఫోటోలు అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు వచ్చాయని, వాటితో పట్టణంలో శోభాయాత్రగా సన్నాయి మేళాలు, భాజా భజంత్రీలతో రామనామ భజనలతో అంతా రామమయం అనే నినాదంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం



నుండి నిర్వహిస్తామని,విధిగా తెల్లటి వస్త్రాలు ధరించి రావాలని ప్రతి ఒక్కరూ సాంప్రదాయ బద్ధంగా కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ అవకాశంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని,పాల్గొని రామయ్య కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం అన్నారు.జనవరి 1 నుండి మండలంలోని గ్రామాలలో పట్టణంలోని అన్ని వార్డుల్లో గడపగడపకు అందజేయడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆలయాల నిర్వాహకులు భక్త మండల్లు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుందర్ సత్సంగ్ మాతృ మండలి బాధ్యురాలు మాశెట్టి జమున, కేవ్‌సింగ్, సుబ్బారావు,చలువాది ఉపేందర్, విజయ్ భాస్కర్, వెంకటేవ డ్రు,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## యాసంగి పంటకు ఎస్సారెస్పీ నీటి విడుదల : ఈఈ నారాయణ

నెల్లికుదురు,డిసెంబర్ 29, (ప్రభాతవార్త)



ఎస్సారెస్పీ స్టేజ్..1 కాల్వల ద్వార ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు మహబాద్ జిల్లాలోని మహబాద్, నెల్లికుదురు, కేసముద్రం మండల పరిధిలో ఉన్న ఆయకట్టుకు యాసంగి పంటల కోసం ఎస్సారెస్పీ కాలువల ద్వార నీటిని జనవరి 1నుండి విడుదల చేస్తున్నట్లు ఎస్సారెస్పీ ఈఈ కోటగిరి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సారెస్పీ కాలువల ద్వార 01.01.2024నుండి 22.03.2024 వరకు దాదాపు రెండు నెలల పై చిలుకు కాలువల ద్వార నీటిని ప్రభుత్వం విడుదల చేయనున్నందున రైతులు నీరు వృధ కాకుండా పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు.

## మంగళపల్లి శ్రీనివాస్‌కు ఎంపిగా అవకాశం ఇవ్వాలి

తొర్రూరు,డిసెంబర్ 29,(ప్రభాతవార్త)



వరంగల్ పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్‌కి అవకాశం ఇవ్వాలని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో తొర్రూరు,పెద్దవంగర,రాయపర్తి మండలాలకు చెందిన ముఖ్య నాకులు సమక్షంలో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మంగళపల్లి శ్రీనివాస్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి తొర్రూరు మండల పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకుడు సామాజిక కార్యకర్త ప్రస్తుతం జెడ్పిటిసి మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లాడర్ గా కొనసాగుతున్న మంగళపల్లి శ్రీనివాస్ అన్ని విధాలుగా సమర్థుడని తెలిపారు.కావున ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు,ఈదురు ఐలయ్య,పెద్దవంగర జడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు యాదగిరిరావు పెద్దవంగర మండల పార్టీ నాయకులు పార్టీ ముత్తినేని శ్రీనివాస్,ఎంపీటీసీ కిరణ్,రాయపర్తి నాయకులు పూస మధు,సంతోష్,సరపంచులు కాలు నాయక్ వెంకన్న సరోజ ఉమా సోమన్న కౌన్సిలర్లు శ్రీనివాసరావు బిఆర్ఎస్ నాయకులు కుర్ర శ్రీనివాస్ దొంగరి శంకర్ కర్నే నాగరాజు,రాయి శెట్టి వెంకన్న,ఉపేందర్,మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య,ఎంపీటీసీ గోసంగి భాస్కర్,యువజన నాయకులు పార్టీ నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

బచ్చన్నపేట, డిసెంబరు 29 (ప్రభాతవార్త :

పార్టీలకు అతీతగా ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించాలని ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని పోచన్నపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనలో గ్రామాల్లోని పేదలందరు వారివారి అవసరమయ్యే పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అధికారులు పూర్తి పర్యవేక్షణలుజరిపి నిజమైన లబ్దిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, ఎంపీటీసీ అరుణ, నాయకులు సిద్దారెడ్డి,శ్రీనివాస్, భాస్కర్, బాలకృష్ణ, సద్దార్థ, కాంసాని మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

**-అడిషనల్ కలెక్టర్ సుహాసిని**

తరిగొప్పుల, డిసెంబరు 29 (ప్రభాతవార్త :



ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుహాసిని అన్నారు. శుక్రవారం మండలంలోని పోతారం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ దరఖాస్తు దారులకు అధికారికంగా దరఖాస్తు ఫారాలను అందించాలని, జిరాక్స్‌లను అనుమతించమని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీవో మిస్రా ఆలం, టీంసభ్యులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలి

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ, డిసెంబరు 29 (ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలని, పార్టీలకు అతీతంగా పనిచేసి పేదలందరికి చేరేవిధంగా చూడాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని 4,8,9,13వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం పల్లా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.



## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు,డిసెంబర్ 29,(ప్రభాతవార్త)



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలంలోని కొమ్మనపల్లి తండాలో ప్రజా పాలన దరఖాస్తులను,ఎంపీడీవో సింగారావు కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచ సంతోష్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల ప్రజాపాలన దరఖాస్తులను అర్హులైన లబ్దిదారులు వినియోగించుకోవాలని ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉన్నటువంటి ప్రభుత్వం,అని పేదల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్మనపల్లి తండా సర్పంచ్ రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారావు మహేందర్,బాలాజీ నాయక్,మెగ్య నాయక్,బిచ్య నాయక్,రమేష్ నాయక్‌లు ప్రజలు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

బచ్చన్నపేట, డిసెంబరు 29 (ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామీణ ప్రాంత ప్రజలు అందరూ అవగాహన కలిగి ఉండాలని సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్, సాల్వాపూర్ గ్రామాలలో వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి, రైతుబీమా భరోసా, సురక్షితమైన తాగునీరు లాంటి పథకాల గురించి మానిటర్లో చూపిస్తు వివరించారు. అలాగే ప్రధానమంత్రి మోడీ సందేశాన్ని వినిపించారు. అభివృద్ధిలో అందరూ పాలుపంచుకుంటామని అధికారులు గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన వారందరూ వినియోగించుకొని లబ్దిపొందాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నూకల నవ్వానర్సి రెడినడ, కీసర లక్ష్మీబాగులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదలకోసం జీవితాన్ని అంకితం చేసిన ధర్మన్న

కేసముద్రంరూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పేదల కోసం నిత్యం పోరాడుతూ వారి అభ్యున్నతే లక్ష్యంగా తుది శ్వాస వరకు సేవలందించిన ప్రజా నాయకుడు ధర్మన్న అని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కొనియాడారు. శుక్రవారం ధర్మన్న 23వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ధర్మన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుండెల కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల కోసం అనునిత్యం ఎన్నో పోరాటాలు చేశారు. అనేక ప్రజా ఉద్యమాలు నడిపి సామన్యుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాడన్నారు. అనేకమంది పేదలకు ఇంటి స్థలాలు ఇప్పించి, పొడు రైతులకు పొడు పట్టాలు అందేవరకు పోరాటాలను ఉధృతం చేశాడని గుర్తుచేశారు. ఆయన జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయమని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్,



కమటం ఉపేందర్, హైమావతి, రవి, ఉప్పలయ్య, సూరయ్య, శ్రీనివాస్, దేవేందర్, శ్రీనివాస్, వెంకన్న, చిన్న, ధర్మన్న తదితరులు పాల్గొన్నారు.

# టిబిసియుఎస్ మండల కన్వీనర్ల నియామకం

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం మండల కన్వీనర్‌గా ఆర్‌వి గుండెబోయిన మల్లయ్య, కో కన్వీనర్‌గా ఉపాధ్యాయులురాలు బుర్ర రజితలు నియామకమయ్యారు. ఈమేరకు గూడూరులో శుక్రవారం నిర్వహించిన మండల బిసి ఉద్యోగుల సమావేశంలో జిల్లా కన్వీనర్ దొంతోజు ఓంకార్ వీరికి నియామక పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగులంతా ఐక్యమై సమస్యల సాధన కొరకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్‌ను రద్దు చేయాలని అన్నారు. రిజర్వేషన్ ప్రక్రియలో అత్యధికంగా నష్టపోతున్నది బిసిలేనని, భావి తరాలకు న్యాయం జరగాలంటే ఇప్పటి నుండే జాగృతమై సంఘటితం కావాలని





కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గునిగంటి శ్రీను, సభ్యులు శివప్రసాద్, రఫీక్, కుమార్, రామకృష్ణ, విద్యాసాగర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తే చర్యలు

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని మీసేవా కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా తమ సేవలకు రుసుములు అధికంగా వసూలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అశోక్‌కుమార్ స్పష్టం చేసారు. తహసిల్ కార్యాలయంలో శుక్రవారం మీసేవా నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ వారికి పలు సూచనలు చేసారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఆధార్ కార్డులకు సంబంధించి ఎలాంటి మార్పులు, చేర్పులకు సంబంధించిన పనులు చేసినా చర్యలు తప్పవన్నారు. అలాంటి వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజాపాలన దరఖాస్తు పత్రాలను తయారు చేసి డబ్బులకు విక్రయించినా, జిరాక్సులు తీసి ప్రజల నుండి అధికమొత్తంలో డబ్బులు ఆశించినట్లు తెలిసినా వారిపై కూడా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిటి కోమల పాల్గొన్నారు.

# గ్రామాలకు చేరుతున్న అయోధ్య అక్షితలు

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి ఆధ్వర్యంలో మండల కేంద్రాలకు చేర్చిన శ్రీరామ చంద్రుడి పూజిత అక్షితలను గ్రామాలకు చేరుస్తున్నారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గ్రామగ్రామాన ఈ అక్షితల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గూడూరు మండల కేంద్రానికి 69 అక్షితల ప్యాకెట్లు చేరుకోగా వాటిని స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భద్రపరిచారు. వాటిని గ్రామాలకు పంపిణీ చేసే ప్రక్రియ కూడా చేపట్టిన క్రమంలో ఇప్పటి వరకు మండలంలో 22 గ్రామాలకు ఈ అక్షితల ప్యాకెట్లు పంపించడం జరిగిందన్నారు. ఒక్కో ప్యాకెట్లో అక్షితలతో పాటు అయోధ్య రామమందిర చిత్రపటం, రామజన్మభూమి విశిష్టతను తెలిపే కరపత్రాలు ఉంటాయని ట్రస్టు మండల బాధ్యులు తెలిపారు. ఈనెల 30 వరకు అక్షితల ప్యాకెట్లు పూర్తిస్థాయిలో గ్రామాలకు చేరుస్తామని, జనవరి 1 నుండి 15 వరకు వాటిని అన్ని గ్రామాల్లో ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజాపాలన దరఖాస్తుల వెల్లువ



గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

అభయహస్తం కార్యక్రమ ంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల ద్వారా లబ్దిపొం దేందుకు గ్రామాలల్లో నిర్వహి స్తున్న గ్రామసభల్లో దరఖా స్తులు పోటాపోటీగా అందజేస్తున్నారు. రెండవరోజు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిర్రకుంటతండా, జంగుతండా, పదమటితండా గ్రామాలలో ఉదయం, రాములుతండా, గోవిందాపురం, పొనుగోడు గ్రామాల్లో మధ్యాహ్నం ఈ గ్రామసభలు జరిగాయి. ఆరు గ్యారంటీ పథకాలలో అవసరమైన పథకాల ద్వారా లబ్ది కొరకు అదే విధంగా తెల్లరేషన్ కార్డులు పొందేందుకు, ఇతర సమస్యల పరిష్కారం కొరకు కూడా ప్రజలు తమ దరఖాస్తులను కౌంటర్లలో అందజేస్తున్నారు. రెండవరోజు గ్రామ సభల ద్వారా గ్యారంటీ పథకాల కొరకు గాను చిర్రకుంటతండాలో 170, రాములుతండాలో 297, జంగుతండాలో 194, గోవిందాపురంలో 291, పదమటితండాలో 85, పొనుగోడులో 150 దరఖాస్తులు అందాయని, ఈ అన్ని గ్రామాల నుండి సాధారణ దరఖాస్తులు మరో 314 అందాయని ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఇప్పటి వరకు మండలంలోని 12 గ్రామాల నుండి మొత్తం 2777 దరఖాస్తులు అందాయని తెలిపారు. గ్రామసభల నిర్వహణ తర్వాత కూడా ఆయా గ్రామాల్లో జనవరి 6 వరకు ప్రజలు తమ దరఖాస్తులు అందజేయవచ్చని ఎంపిడిఓ తెలిపారు.

# భవన నిర్మాణ సంఘం సమావేశం

కేసముద్రంరూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఏఐటియుసి నుండి సిఐటియులో 30మంది చేరినట్లు సంఘం సభ్యులు తెలిపారు. దాసరి ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని కార్మికుల కోసం నిత్యం పనిచేస్తున్నందున సంఘంలో చేరినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అనబత్తుల లక్ష్మయ్య, మాచర్ల శంకర్, రమేష్, యాకయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



కేసముద్రం రూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని వెంకటగిరి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రాజరాజేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. బొమ్మనపల్లి రఘునాథాచార్యులు, కుమారశర్మ, ఆలయ పూజారి ఆదర్శ ఆధ్వర్యంలో కలశపూజ, హోమం, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర మార్క్‌ఫెడ్‌డైరెక్టర్ మర్రి నారాయణరావు రంగమ్మ దంపతుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి లింగాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి గొండ్ల మల్లయ్య, గ్రామ పెద్దలు ఎలుక రాంరెడ్డి, సోల్లేటి సత్యనారాయణ, వెంకట్రావు, యాకయ్య, వెంకన్న, వద్దిరాజు దేవేందర్, హరీష్‌నాయక్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలయ నిర్మాణానికి పల్లెర్ల కేశవరావు స్థలాన్ని ఇవ్వగా, ఎన్.ఆర్.ఐ పల్లెర్ల రమేష్ రూ.10లక్షల విరాళం ప్రకటించారు. దాదాపు 50లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు దాతలు విరాళాలు ఇవ్వాలని తెలిపారు.

# మంగళపల్లి పార్లమెంటు ఎన్నికల బరిలో నిలవాలి

కేసముద్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నేత, నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుసేన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలవాలని ఆ సంస్థ మానుకోట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ విజ్ఞప్తి చేసారు. నిరంతరం ప్రజల సమస్యలకు, ఆపదలో ఉన్న సాధారణ జనానికి అండగా ఉంటూ వారి హక్కుల రక్షణ కొరకు కృషి చేస్తు సబ్బండ వర్గాల అభివృద్ధికి పని చేస్తున్న హుసేన్ పార్లమెంట్ సభ్యుడిగా ఉంటే మరింత ప్రయోజనం అందించగలడన్నారు. హుసేన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిలిస్తే తమ పూర్తి మద్దతు ఉంటుందని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ భట్టు శ్రీనివాస్ తెలిపారు.

# డిప్యూటీ సిఎంను కలిసిన బుడిగె

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లా పుర్‌మెట్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రిని కలిసిన సతీష్‌గౌడ్ ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మానుకోట జిల్లా అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేసినట్లు సతీష్‌గౌడ్ తెలిపారు.

# రేటు ఎక్కువ, దిగుబడి తక్కువ

మొదటి పేజీ తరువాయి

పులుకుతండటంతో రైతులు ఓ వైపు సంతోషం వ్యక్తం చేస్తున్నప్పటికీ మరోవైపు దిగుబడి తగ్గిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు జిల్లాలలో రామప్ప, లక్నవరం, మల్లూరు వంటి మేజర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉండగా సుమారు వెయ్యికి పైగానే కుంటలు, చెరువులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రతి ఏటా రైతులు అధిక మొత్తంలో వరి పంటను సాగుచేస్తారు. ఖరీఫ్ సీజన్‌లో సన్నరకం వంగడాలైన బిపిటి 5204, జేజీఎల్, తదితర విత్తనాలు సాగుచేస్తారు. కుంటల కింద దొడ్డు రకం వరి వంగడాలైన 1010, స్వర్ణ వంటి తదితర రకాలు సాగు చేస్తారు. అయితే ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు అధికంగా దొడ్డు రకం వరి వంగడాలతో పాటు సన్న రకం వరి వంగడాలను సాగచేశారు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన వరి పైర్లు కొన్ని ఈని పూత దశకు రాగా, మరికొన్ని పైర్లు కాయ గొలుసు దశకు వచ్చాయి. ప్రధానంగా సన్న రకం ధాన్యాలైన బిపిటి, జేజీఎల్ పైర్లు ఈనె దశలో



ఉండగా కురిసిన వర్షాలకు కొంత మొత్తంలో గొలుసులు తాలుగా మారాయి. ముందుగా వేసిన వరి పైర్లు కోత దశలో ఉండగా వర్షాలకు భూమి తడిచి పొలాలు ఆరకుండా ఉండి కోతలు ఆలస్యం అయినందున పొలాలు తారి పోయాయి. దీనితో వరి దిగుబడి గణనీయంగా పడిపోయి ఎకరాకు 25 బస్తాల నుండి 30 బస్తాల వరకు వచ్చాయి. అయితే పండించిన సన్న రకం వడ్లకు డిమాండ్ ఉండటంతో క్వింటాలు రూ. 2500 వరకు ధర పలుకుతుంది. సన్న రకం ధాన్యానికి అధిక ధర ఉన్నందుకు సరైన దిగుబడి వస్తే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే వారు. దురదృష్ట వశాత్తు దిగుబడి తగ్గడం, కోత మిషన్‌లకు అధిక ధర



ఉండటంతో రైతుల జీవితాలు కుదేలువుతున్నాయి.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝూ**

ప్రభాతవార్త-బాలసముద్రం:

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేల వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కొనేందుకు పూలు సూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ గురువారం ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వ హించు కునే నూతన సంవత్సర వేడుక సందర్భంగా వరంగల్ పోలీస్ కమీషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ క్రైమ్, షీటీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు



చెందిన పోలీసులు ముమ్మ రంగా పెట్రో లింగ్ నిర్వ హిస్తారు ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించు కోవాల్సి వుంటు ందని, ఈ నూతన సంవత్సర వేడుకల సంద ర్భంగా ఏర్పాటు చేసే సంస్కృతిక కార్య క్రమాలకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అధికారుల నుండి ముందస్తు అను మతులు తీసుకోవడంతో పాటు వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఏర్పాటు వేసిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ జోరుగా సాగుతోంది. మహదేవపూర్ మండలం లోని అంబట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని ప్రజల నుండి ఆరు గార్యంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 6గ్యారంటీలను ప్రతి పేద వాడి ముంగిట్లోకి చేరడానికి ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం కొలువైన నెల రోజుల్లోనే మహిళలకు ఉచిత బసు సౌకర్యం కల్పించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీకి పరిమితిని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచడం జరిగిందని గతంలో



రైతుబంధు పథకం కింద అనర్హులకు లబ్ది జరుగిందని, వాటిని సరి చేసి క్షేత్రస్థాయిలో దున్నిసాగు చేసే రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తామని, వచ్చేపంట నుంచి ధాన్యం కింటాళ్లపై రూ.500ల బోనస్ అందించడం జరుగు తుందని, అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500, 500గ్యాస్ సిలీండర్, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాలను రాజకీయా లక తీతంగా అర్హులైన పేదలందరికీ అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపిపి బి.రాణ బాయి- రామా రావు, జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరు పతయ్య, పలిమెల ఎంపిపి కురుసం బుచ్చక్క, తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య, యంపిడిఓ రవీంద్రా నాథ్, సర్పంచ్ విలాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాది నిరోదక టీకాలు వందశాతం అయ్యేలా చూడాలి

మహబూబాబాద్,డిసెంబర్29,ప్రభాతవార్త

జిల్లాలో వ్యాది నిరోదక టీకాలు 100శాతం పూర్తి అయ్యేటట్టు చూడాలని సిబ్బందికి జిల్లా వైద్యాధికారి అంబరీష సూచించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గంగారం ప్రాథమిక సెంటర్, కంబాలపల్లి పరిధిలోని హెల్త్‌వెల్నేస్‌సెంటర్‌లను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వారాల లోపు గర్భిణీ స్త్రీల రికార్డు నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చేయాలన్నారు. మూడు,నాలుగు చెకప్‌లు ఏరియా ఆసుపత్రిలో చేయించాలని, గర్భిణీ స్త్రీలకు సంబందించిన గైనకాలజిస్ట్ డాక్టర్‌తో మారి స్కానింగ్ ఉండునని ఆశా కార్యకర్తలు అందరూ ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదేవిధంగా అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాదులను ప్రాథమికంగా గుర్తించి మందులు



అందించాలని వ్యాది నిరోదక టీకాలు 100శాతం అయ్యే టట్టుగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ కృష్ణార్జున రావు, డిపివో రుక్ముద్దిన్, వైద్యా ధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతి, లక్ష్య ప్రోగ్రాంను
# పక్కాగా అమలు చేయాలి

**పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు**

**ఉత్తమ ఫలితాలు సాధనకు టీచర్లు కృషిచేయాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**

ములుగు, డిసెంబర్ 29, (ప్రభాతవార్త :



ఉన్నతి, లక్ష్య ప్రోగ్రాం ను పాఠశాలల్లో పక్కాగా అమలు చేయాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. డీఈఓ కార్యాలయంలో జిల్లాలోని 9 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల స్పెషల్ ఆఫసర్స్‌తో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు జనవరి 1 నుండి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. ములుగు జిల్లాలో పదవ తరగతిలో ఈ సారి కూగా ఉత్తమ ఫలితాలు సాధించే రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని అన్నారు. కేజీబీవీ పాఠశాలలకు ఐఎఫ్‌పి ప్యానెల్స్ వచ్చినందున విద్యార్థులకు డిజిటల్ బోధన అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, స్వీయ రక్షణను పెంపొందించేలా కరాటే శిక్షణ కార్యక్రమం అమలు చేయాలని తెలిపారు. 6 కేజీబీవీ లలో ప్రతి పాఠశాలకు 8 కంప్యూటర్‌ల చొప్పున వచ్చాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 31 లోగా పదవ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, రమాదేవి, సాంబయ్య, కన్సల్టెంట్ మనోహర్, ప్రవీణ్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

# దళారీల మాటలను నమ్మద్దు

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝూ**

ప్రభాతవార్త- బాలసముద్రం:



ప్రజాపాలన కేంద్రాల పరిపాలనలో భాగంగా మున్సిపల్ స్టేడియం దేశాయిపేటలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాలను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝూ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తుతో పాటు ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమీషనర్ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ అర్హులైన వ్యక్తులు ఎవరైనా ఈ పథకాలకి దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రజలు ఎవరు దళారీల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే పోలీస్ అధికారులకు, 8712685257 నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీస్ కమీషనర్ ప్రజలకు సూచించారు. ఈ కేంద్రాలను పరిశీలంచిన వారిలో వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.